జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 243 విశాఖపట్నం గురువారం 19 మే 2022 8 పేజీలు వెల : 5.00



కా వ లె ను

Sneha TV టీవీ లలో

పనిచేయుటకు సబ్ ఎడిటర్స్, కోఆర్డినేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, యాంకర్స్,

ఆకర్షణీయమైన జీతం కలదు

అనుభవం గల వారు, ఆసక్తి గలవారు

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్

7660027683




# బీసీ ఓట్లు.. వయా కృష్ణయ్య..!

విజయవాడ, మే 18, (ప్రజాపాలన ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లను కొల్లగొట్టేందుకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో ఎత్తుగడ వేశారు. జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను ఏపీ తరఫున రాజ్యసభకు పంపిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీసుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణలతో చర్చించి, అభ్యర్థుల జాబితాను ఖరారు చేశారు. ఈ నెలాఖరులో ఖాళీ అయ్యే నాలుగు స్థానాలకు విజయసాయిరెడ్డి, బీద మస్తాన్ రావు, నిరంజన్ రెడ్డి, ఆర్. కృష్ణయ్యపేర్లను ఖరారు చేసినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు.అయితే.. ఆర్.కృష్ణయ్య జగమెరిగిన బీసీ నేత. బీసీల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కూడా అనేక ఉద్యమాలు చేశారు. అలాంటి బీసీ పెద్ద ఆర్.కృష్ణయ్యను వైసీపీ అధినేత నేరుగా రాజ్యసభకు పంపాలనే నిర్ణయం తీసుకోవడం వెనుక జగన్ రెడ్డి రాజకీయ ఎత్తుగడ ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అయితే.. తెలంగాణకు చెందిన కృష్ణయ్యను వనిగట్టుకుని ఏపీ తరఫున ఊహించని విధంగా అందలం ఎక్కించాలనుకోవడంతో పలువురిలో ఆశ్చర్యం కలుగుతోంది. తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంపు ఆఫీసులో జగన్ తో మంగళవారంనాడు ఆర్. కృష్ణయ్య భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే ఏపీ నుంచి రాజ్యసభకు పంపించేవారి జాబితాను జగన్ ఫైనల్ చేశారంటున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ఏర్పడే నాలుగు ఖాళీలకు సంబంధించిన షెడ్యూల్ కూడా కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఏపీ నుంచి రాజ్యసభకు విజయసాయిరెడ్డిని కొనసాగించడంతో పాటు నెల్లూరుకు చెందిన పారిశ్రామికవేత్త, మాజీ టీడీపీ నేత బీద మస్తాన్ రావును కన్ఫం చేశారని అన్నారు. మరో అభ్యర్థిగా ఉత్తరాంధ్రకు చెందిన బీసీ మహిళ, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణికి ఛాన్స్ ఇస్తారనే వార్త రాజకీయ వర్గాల్లో హల్ చల్ చేసింది. (మిగతా 2లో..)

# ఉంగుటూరు నియోజకవర్గంపై వరాల జల్లులు..

- నాడు తండ్రి... నేడు తనయుడికి ఆత్మీయ స్వాగతం
- రైతు భరోసా సభలో సీఎం జగన్ వరాల జల్లు
- అభివృద్ధికి బాటలు వేసిన నేతలు



ఏలూరు(గణపవరం) (ప్రజాపాలన ప్రతినిధి : నాడు తండ్రి వైఎస్సార్, నేడు తనయుడు వైఎస్ జగన్ అడిగిందే తడవుగా ఉంగుటూరు నియోజకవర్గంపై వరాల జల్లులు కురిపించారు. ఇద్దరూ గణపవరం పర్యటనకు వచ్చి సభాముఖంగా వరాలు ఇచ్చారు. పైగా ఇద్దరి సభా వేదిక ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం విశేషం. 2007లో తొలిసారి గణపవరం వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గణవపరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.గణపవరం డిగ్రీ కాలేజి అభివృద్ధికి రూ. కోటి మంజూరు చేశారు. గణపవరం మండలంతోపాటు నిడదవోలు, తణుకు, తాడేపల్లిగూడెం, అత్తిలి మండలాలకు ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రకాల్వ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాల్వలో పూడిక తీత, ఇరువైపులా గట్లు పటిష్టం చేసి ఒకవైపు బీటీ రోడ్డు, మరోవైపు కంకర రోడ్డు నిర్మించడం, ఆయా గ్రామాల వద్ద ఐదేసి కోట్ల రూపాయలతో వంతెనల నిర్మాణం చేపట్టారు. గణపవరంలో దాదాపు వెయ్యి ఇళ్లతో వైఎస్సార్ ఇందిరమ్మ కాలనీ నిర్మాణం ప్రారంభించి, వాటిని మరోసారి వచ్చి ప్రారంభోత్సవం చేశారు. (మిగతా 2లో..)

# ఏపీలో ఇక నిరంతరాయ విద్యుత్ సరఫరా




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కానుంది. మరోవైపు పరిశ్రమలకు విద్యుత్ కోతల వేళలు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.మే 9 నుంచి పరిశ్రమలకు పవర్ హాలిడే ఉపసంహరణ కొనసాగుతోందని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఈ నెల 16వ తేదీ నుంచి పరిశ్రమలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా ఇస్తున్నట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు కొరత వలన కొద్దిరోజుల పాటు పరిశ్రమలకు విద్యుత్ పంపిణీ లో సమస్యలు తలెత్తాయని, ప్రస్తుతం పరిస్థితి మెరుగుపడటంతో అన్ని రంగాల వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం నంద్యాల జిల్లా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడి వివాహానికి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో కాటసాని కుమారుడు శివఓబుల్‌రెడ్డి వివాహం మేధాశ్రీతో జరుగుతోంది. ఈ కార్యక్రమానికి సీఎం జగన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇదిలా ఉండగా, పెళ్లి కుమార్తె మేధాశ్రీ తండ్రి పెద్ది సాయిరెడ్డి హైదరాబాద్‌లో ప్రముఖ వ్యాపారవేత్త. ఈ వివాహ వేడుకకు ఏపీ, తెలంగాణ నుంచి పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




## కోనసీమ జిల్లా పేరు మార్పు..

కోనసీమ, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రపద్రేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కోనసీమ జిల్లా పేరును మార్చింది. జిల్లాను పేరును డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా పేరు మార్చుతున్నట్టు నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది.

# కాంగ్రెస్‌కు హార్దిక్ పటేల్ రాజీనామా



గాంధీనగర్, ప్రజాపాలన ప్రతినిధి : గుజరాత్ అసెంబ్లీకి మరి కొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాటీదార్ ఉద్యమ నేత, గుజరాత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హార్దిక్‌పటేల్ రాజీనామా చేశారు. 2019లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన హార్దిక్.. కొద్ది రోజులుగా పార్టీ విధానాల పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యలను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన హార్దిక్.. ఎట్టకేలకు బుధవారం పార్టీ నుంచి పక్కకు తానే స్వయంగా ప్రకటించారు. తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ కి పంపారు. ఆ లేఖను ట్విట్టర్ లో షేర్ చేశారు."కాంగ్రెస్ పార్టీలో ఉన్న పదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. నా సహచరులు గుజరాత్ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని అనుకుంటున్నాను. గుజరాత్ కోసం భవిష్యత్‌లో మరింత ఉత్తమంగా పని చేయడానికి ఈ అడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను" అని రాజీనామా లేఖను షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీపై హార్దిక్ విమర్శలు చేస్తున్నారు. పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత లేదని, పార్టీలో అంతర్గత పోరులు సైతం తారా స్థాయిలో ఉన్నాయంటూ హార్దిక్ పలుమార్లు చెప్పుకొచ్చారు. అయితే ఒకానొక సమయంలో ఈ కుమ్ములాటలను పార్టీ చక్కదిద్దుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ వాస్తవంలో అలాంటిదేమీ జరగలేదని హార్దిక్ రాజీనామా చెబుతోందని విశ్లేషకులు అంటున్నారు.

# ఐదు ఖండాలను చుట్టేసిన కామ్య..

## 'సాహస్' పేరుతో ఐదు ఖండాలను చుట్టేసిన కామ్య కార్తికేయన్



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : 'మహిళలు, ఆడపిల్లలు అవరోధాల్ని అధిగమించి.. ఖండాతరాల్లో ఖ్యాతిని ఇనుమడింపజేయాలి. ఇలాంటి వారందరికీ విశాఖ నగరానికి చెందిన కామ్య కార్తికేయన్ అనే చిన్నారి స్ఫూర్తినిచ్చింది. దక్షిణ అమెరికాలోని అత్యంత ఎత్తయిన అకాన్‌కాగువా పర్వతాన్ని అధిరోహించి భారతీయులందరి లోనూ స్ఫూర్తి నింపింది. ఇది ఎంతో గర్వకారణం. అందుకే ఈ విషయాన్ని అందరితో పంచుకుంటున్నాను.'

**మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ**

ఈ ఒక్క ప్రశంస చాలు.. ఆమె సాధించిన ఘనత గురించి చెప్పుకోవడానికి.! బుడి బుడి అడుగులు వేసే వయసులోనే.. కొండలెక్కడం మొదలుపెట్టింది. బొమ్మలతో ఆడుకోవాల్సిన సమయంలో పర్వతారోహణ చేపట్టింది. అలా మొదలైన ప్రయాణం.. రికార్డులు తిరగరాసేంత వరకు చేరింది. మూడేళ్లకే ట్రెక్కింగ్.. తొమ్మిదేళ్లకే ఎవరెస్ట్, పదేళ్లకే కిలిమంజారో.. ఇప్పుడు సాహస్.. ఇలా ఆ బాలిక సంకల్పబలం ముందు శిఖరం సైతం సాహో అంటోంది. ఏడు ఖండాల్లోని ఎత్తైన శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా అడుగులు వేస్తూ.. ఇప్పటికే ఐదు అతి ఎత్తయిన శిఖరాగ్రాల్లో భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడించింది. వచ్చే నెలలో ఉత్తర అమెరికాలోని అతి ఎత్తయిన శిఖరం డెనాలీని చేరుకునేందుకు సన్నద్ధమవుతోంది. ఆ సాహసి పేరే కామ్య కార్తికేయన్.

**ఐదు ఖండాల్లో త్రివర్ణ రెపరెపలు**

ఒక్కో రికార్డు తన ఖాతాలో వేసుకుంటున్న కామ్య.. 2017 మే 16 నుంచి రోజుకు 9 గంటల పాటు నడుస్తూ 9 రోజుల్లోనే 18 వేల అడుగుల ఎత్తయిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను పూర్తి చేసి.. ఈ ఘనత సాధించిన అతి చిన్న వయసున్న భారతీయ బాలికగా రికార్డు సొంతం చేసుకుంది. అప్పుడే ' (మిగతా 2లో..)


మనువాద రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎజెండా మీద మన అభిప్రాయాలు తెలిపితే భిన్నాభిప్రాయాలు వస్తాయి మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే.. బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు బహుజన రాజ్యాధికారం వస్తది.

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)

# ఐదు ఖండాలను చుట్టేసిన కామ్య..

(మొదటి పేజీ తరువాయి)

సాహస్'యాత్రకు బీజం పడింది. ఏడు ఖండాల్లోని అతి ఎత్తయి న పర్వతాలను అధిరోహించాలన్న సంకల్పం కామ్యలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అనుకున్నదే తడవుగా.. ఎవరెస్ట్ ఎక్కిన కొద్ది నెలల వ్యవధిలోనే ఆఫ్రికా ఖండంలో 19,340 అడుగులతో అతి ఎత్తయిన పర్వతమైన కిలిమంజారోని అధిరోహించింది. పిన్న వయసులోనే కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన రెండో భారతీయ బాలికగా మరో రికార్డు సాధించింది. పదేళ్ల వయసులో స్టాక్ కాంగ్రి పర్వతారోహణను విజయవంతంగా పూర్తిచేసి మరో రికార్డు సృష్టించింది.

ఆసియా, ఆఫ్రికా తర్వాత ఆస్ట్రేలియా ఖండంలో 7,310 అడుగుల అత్యంత ఎత్తయిన శిఖరం మౌంట్ కోసియాజ్కోను 2019లో పూర్తి చేసింది. తల్లి లావణ్యతో కలిసి వెళ్లిన కామ్య.. మైనస్ 5 డిగ్రీల ఉష్ణోగ్రత వేధిస్తున్నా.. మౌంట్ కోసియాజ్కోను అధిరోహించిన అతి పిన్నవయస్కురాలిగా చరిత్ర సృష్టించింది. కామ్య పట్టుదలకు ఆస్ట్రేలియన్ ఎంబసీ అభినందనలు తెలిపింది.

అనంతరం దక్షిణ అమెరికాలోని 22,837 అడుగుల అత్యంత ఎత్తయిన అకాన్కాగువా పర్వతాన్ని అవలీలగా అధిరోహించేసింది. రష్యాలోని 18,510 అడుగుల ఎత్తయిన ఎల్‌బ్రుస్ పర్వతాన్ని అధిరోహించి ప్రపంచంలో అతి చిన్న వయస్కురాలిగా రికార్డు పుటల్లో స్థానం సంపాదించింది.

**ఆ అలవాటే.. అవార్డులు తెచ్చిపెడుతోంది!**

విశాఖ నగరానికి చెందిన కామ్య కార్తికేయన్ తండ్రి కార్తికేయన్ తూర్పు నౌకాదళంలో కమాండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కార్తికేయన్ స్పోర్ట్స్ పర్సన్‌గా నేవీలో ప్రశంసలు అందుకున్నారు. ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుంది కామ్య కార్తికేయన్. కామ్యకు నడక రాని సమయంలో తండ్రి కార్తికేయన్, తల్లి లావణ్య ఆ చిన్నారిని ఎత్తుకొని ట్రెక్కింగ్‌కు, వాకింగ్‌కు వెళ్లేవారు.

బుడిబుడి అడుగులు వేస్తున్న సమయంలో తల్లిదండ్రులతో పాటు కామ్య కూడా ట్రెక్కింగ్ అలవాటు చేసుకుంది. ఆ అలవాటే.. కామ్యకు రికార్డులు తెచ్చిపెడుతున్నాయి. అలా నగరంలోని వివిధ కొండల్లో జరిగే ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించింది. మూడేళ్ల ప్రాయంలో ముంబయిలోని లొనోవ్‌లా ప్రాంతంలో ట్రెక్కింగ్‌లో తండ్రితో పాటు పాల్గొని అందరినీ అబ్బురపరిచింది.

తల్లిదండ్రులతో కలిసి సహ్యాద్రి పర్వత శ్రేణులతో పాటు గుల్మర్గ్ దర్శనీయ స్థలానికీ నడుచుకుంటూ వెళ్లింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడలేదు. మహారాష్ట్రలోని డ్యూక్స్ నోస్, రాజ్‌గడ్ పర్వతాలను నాలుగేళ్ల వయసులో తల్లిదండ్రులతో పాటు అవలీలగా ఎక్కి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఏడేళ్ల ప్రాయంలో హిమాలయాల ట్రెక్కింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమైంది.

మొదటి ప్రయత్నంలో 2015 మేలో హిమాలయ పర్వత శ్రేణిలో 12 వేల అడుగుల చంద్రశీల, 2016లో 13,500 అడుగుల హర్‌కిదున్, 13,500 అడుగుల ఎత్తయిన కేదార్‌కంఠ, 5,029 మీటర్ల ఎత్తులో ఉన్న రూప్‌కుండ్ మంచు పర్వతారోహణ పూర్తి చేసింది. తొమ్మిదేళ్ల వయసులోనే హిమాలయాల్లోని రూప్‌కుండ్ మంచు సరస్సును అధిరోహించి.. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు అర్హత సాధించింది.

**ప్రశంసించిన మోదీ**

మన్‌కీ బాత్‌లో విశాఖ నగరానికి చెందిన కామ్య కార్తికేయన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు జల్లు కురిపించారు. ఆసియా అవల ఉన్న దేశాల్లో 7 వేల మీటర్ల అత్యంత ఎత్తయిన శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన కామ్య ధైర్యం అందరిలోనూ స్ఫూర్తినింపిందంటూ కొనియాడారు. 'మిషన్ సాహస్'లో భాగంగా పర్వతారోహణ చేస్తున్న కామ్య వివిధ దేశాల్లో ఉన్న అత్యంత ఎత్తయిన శిఖరాలను అధిరోహించాలని లక్ష్యంగా ముందుకెళ్తోందన్నారు. ఈ మిషన్‌లో కామ్య సఫలీకృతమై. భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. శక్తి సామర్థ్యాల విషయంలో భారతీయ మహిళలందరికీ స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. సాహస యాత్రలకు గుర్తింపుగా ఇటీవలే పీఎం రాష్ట్రీయ బాల పురస్కారాన్ని కూడా కామ్య అందుకుంది.

**ఉత్తర అమెరికా వైపు అడుగులు..**

విశాఖ నేవీ స్కూల్‌లో చదువుతున్న కామ్య కార్తికేయన్.. ఆరో ఖండంలోనూ సత్తా చాటేందుకు సన్నద్ధమవుతోంది. సాహస్ యాత్రలో ఉత్తర అమెరికాలోని అలస్కాలోని అతి ఎత్తయిన శిఖరం డెనాలీపై భారత కీర్తి పతాకాన్ని ఎగరేయాలని భావిస్తోంది. జూన్ 22వ తేదీన ఈ యాత్రను ప్రారంభించేందుకు ముహూర్తంగా నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పూర్తి సన్నద్ధతతో కామ్య ఉన్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు.

డెనాలీ పర్వత శిఖరం 20,310 అడుగుల ఎత్తు ఉంటుంది. దీన్ని అధిరోహించే కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేస్తే.. మిగిలినది అంటార్కిటికాలో అతి ఎత్తయిన శిఖరం మౌంట్ విన్సెన్ మాసిఫ్. ఇది అంటార్కిటికా మంచు పర్వత శ్రేణుల్లో 16,050 అడుగుల ఎత్తులో ఉంది. దీనిని కూడా అధిరోహిస్తే.. కామ్య కార్తికేయన్ సాహస్ యాత్ర పూర్తవుతుంది.

**ఏడు ఖండాల్లోనూ దేశ కీర్తిని పెంచడమే లక్ష్యం**

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ప్రతి అడుగు ముందుకేస్తున్నాను. అమ్మ లావణ్య నా వెన్నంటే ఉంటుంది. అందుకే.. అటు చదువులోనూ, ఇటు పర్వతారోహణలోనూ అపజయమే లేకుండా ముందుకెళ్లగలుగుతున్నాను. ఏడు ఖండాల్లో ఉన్న అతి ఎత్తయిన శిఖరాలను అధిరోహించి భారతీయ జెండాను రెపరెపలాడించడమే నా లక్ష్యం. జూన్‌లో ఉత్తర అమెరికా శిఖరాన్ని అధిరోహించిన తర్వాత.. అంటార్కిటికాలోని చివరి పర్వతాన్ని ఎక్కేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటా. కష్టమైనా ప్రతి ఒక్క విజయాన్ని సాధించే తీరుతాను.

**–కామ్య కార్తికేయన్, పర్వతారోహణ చేస్తున్న బాలిక**

ఇకపై వేసే ప్రతి అడుగూ ఒక సవాలే..

చిన్నతనం నుంచి మాతో పాటు ట్రెక్కింగ్‌కు తీసుకెళ్లే వాళ్లం. ఏ మాత్రం ఇబ్బంది పడేది కాదు. వేము నడవొద్దని చెప్పినా.. వినకుండా మాతో పాటు ఎంత ఎత్తుకైనా నడుచుకుంటూ వచ్చేది. అలా అలవాటు చేసుకున్న కామ్య.. శారీరకంగానూ మానసికంగానూ పర్వతారోహణకు సిద్ధపడుతూ వచ్చింది.

ఇప్పటి వరకూ ఐదు అతి పెద్ద శిఖరాలు అధిరోహించినందుకు గర్వంగా ఉంది. అయితే.. ఇకపై కామ్య వేసే ప్రతి అడుగూ సవాలుతో కూడుకున్నది. అంతే కాదు.. ఎక్కువ ఖరీదైన అంశం కూడా. ఎందుకంటే.. ఈ రెండు శిఖరాలను అధిరోహించాలంటే ఆర్థికంగా ముడిపడిన అంశం. ప్రభుత్వం తోడ్పాటునందించాలని కోరుతున్నాం.


**–లావణ్య కార్తికేయన్, కామ్య తల్లి**

## న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ మరియు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి తసిద్ హుస్సేన్



వినుకొండ మే 18 (ప్రజాపాలన ప్రతినిధి):జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సమస్త అమరావతి వారి ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ హాల్ నందు వివిధ న్యాయ సేవలపై పోలీసులు మరియు న్యాయవాదులకు కోర్టుకు వివిధ పనులపై వచ్చు సాధారణ ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లు మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ మరియు వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి తసిద్ హుస్సేన్ తెలిపారు ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నందు లోక్ అదాలత్ అనగా ఏమిటి లోక్ అదాలత్ ద్వారా న్యాయ సహాయం ఉచితంగా పొందడం ఎలా ఎవరైనా వ్యక్తులు అరెస్టు కాబడిన న్యాయం కోసం ఎవరిని సంప్రదించాలి అలాగే రిమాండ్ కాబడిన వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం పొందడం ఎలా పోలీసు వారు స్పందించినప్పుడు న్యాయం కోసం న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి న్యాయ సహాయం పొందడం అనే అంశాలపై ప్రజలకు న్యాయవాదులకు పోలీసులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రెసిడెంట్ ఆర్. సామ్రాజ్యం పోలీసులు కోర్టు నకు వివిధ పనుల కొరకు వచ్చు సాధారణ ప్రజలు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విజయసాయి రెడ్డితో నీలం శ్యాం భేటీ!



చీరాల, మే 18, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం శామ్యూల్‌మోజెస్ బుధవారం పార్టీ అగ్రనేత, రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డిని తాడేపల్లిలో కలుసుకున్నారు. రెండోసారి రాజ్యసభ సభ్యత్వం పొందిన సందర్భంగా,ఆయనకు అభినందనలు తెలిపారు. అదే సమయంలో చీరాల నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను, వైసిపి వ్యవహారాలను ఆయనకు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అందరికన్నా ముందుగా నీలం శామ్యూల్ మోజెస్ చీరాలనియోజకవర్గంలో ప్రారంభించడం తెలిసిందే. తనకు పార్టీ, జగన్ రెండు కళ్లు అని ఆయన చెప్పారు. చీరాలలో పార్టీసీనియర్ నేతలను, అంకితభావం కలిగిన శ్రేణులను, అధిష్టానం ప్రోత్సహించాలని విజయసాయిరెడ్డిని, నీలం శ్యామ్యూల్ మోజెస్ కోరారు.

## బాపట్ల పార్లమెంట్ పార్స్ అధ్యక్షునిగా నియామక పత్రం అందుకున్న నూకతోటి బాబు రావు




బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి ) : బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ప్రతీ మండల, జిల్లా, పార్లమెంట్ పరిధిలో నాయకులను నియమిస్తూ ముందుకు దూసుకెళ్తున్న పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్ )ఆద్వర్యంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు గా నూకతోటి బాబు రావు చీరాలకి అందరి




సమక్షంలో నియామక పత్రాన్ని అందించారు. స్నేహ ఆఫీస్ బాపట్ల నందు జరిగిన ఈ సమావేశం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన పూలె అంబెడ్కర్ రాజ్యాధికార సమితి కోర్డినేటర్ కటికల. రవికుమార్ పాల్గొని ,సమసమాజ నిర్మాతలు బుధుడు,జ్యోతిరావు పూలే, అంబెడ్కర ఆలోచన విధానంతో బహుజన రాజ్యాధికారం కొరకు పనిచేయాలని ఎన్ . బాబురావుని కొరారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ . కాగిత వరప్రసాద అధ్యక్షత వహించగా, అంబెడ్కర్ టివి . డైరెక్టర్ గురజాల. శ్రీనివాసరావు, స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ కాగిత. సుందర దాసు , రిటైర్ ప్రిన్సి పాల్ దాసరి. సామ్ ఎం. ప్రేమనంద్ కుమార్ , డా. టి. విజయకుమార్ , పల్నాటి. శ్రీరాములు , జె. జోసఫ్ ,స్టాలిన్ ,స్నేహసభ్యులు,స్నేహ మాక్స్ సభ్యులు,మాక్స్ లో. పనిచేయుచున్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పక్షపాతి..ముఖ్యమంత్రి జగన్...: ఎమ్మెల్సీ పోతుల సునీత




చీరాల, మే 18, ప్రజాపాలన : రాజ్యసభ సభ్యులుగా బీసీలకు అవకాశం ఇచ్చి, బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. చీరాల గడియా రస్థంభం సెంటర్లో, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత ఆధ్వర్యంలో,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి సైతం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా బీద మస్తాన్ రావు,ఆర్. కృష్ణయ్యలను రాజ్యసభ సభ్యులుగా ఎంపికచేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీ ల పక్షపాతి అని మళ్ళీ నిరూపించుకున్నారన్నారు. అదేవిధంగా అనేక కార్పొరేషన్లలో కూడా బీసీ లకే అధిక పదవులు కేటాయించారన్నారు. మునిసిపాలిటీ,పంచాయతీలలో కూడా అధికశాతం బీసీలు,ఎస్.సి.ఎస్.టీ.మైనార్టీలకే కేటాయించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ లకు పలుగు,పార,కత్తెర మాత్రమే ఇచ్చారని, పదవులలో మొక్కుబడి ప్రాధాన్యత ఇచ్చారే తప్ప, జగన్ లా బిసి లకు పెద్ద పీట వేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో మరల మనమందరం జగన్మోహన్ రెడ్డి నే ముఖ్యమంత్రి గా గెలిపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల సురేష్, దాసి పీటర్, రమేష్, దాసరి డేవిడ్, డీ. రమేష్, మల్లెల బుల్లిబాబు, గోలి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఓట్లు.. వయా కృష్ణయ్య..!

(మొదటి పేజీ తరువాయి)

మరో స్థానాన్ని గుజరాత్ కు చెందిన పారిశ్రామికవేత్త అదాని సతీమణికో లేక ఆయనకో కేటాయించారని గతంలో వార్తలు వచ్చాయి. మరో స్థానంలో న్యాయవాది నిరంజన్ రెడ్డి పేర్లు వినిపించాయి. కాగా.. తాజా పరిణామంలో నాలుగోస్థానంలో కిల్లి కృపారాణికి బదులు బీసీ నేత ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపిస్తుండడం విశేషం. బీసీ ఓట్ల కోసం జగన్ గాలం వేయడమే కాకుండా ఇక్కడ గమనించాల్సిన మరో అంశం ఉంది. ఇంతకు ముందు ఆర్.కృష్ణయ్య కూడా తెలుగుదేశం పార్టీ నుంచి తెలంగాణలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బీద మస్తాన్ రావు కూడా టీడీపీ మాజీ నేతే కావడం గమనార్హం. మస్తాన్ రావుతో పాటు ఆర్. కృష్ణయ్యను పెద్దల సభకు పంపించాలనే జగన్ నిర్ణయం వెనుక టీడీపీని దెబ్బతీయాలనే కుటిల యత్నం ఉందని రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు వస్తున్నాయి. బీసీ సమస్యలపై ఆర్.కృష్ణయ్య ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. అప్పటి ఏపీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి కృష్ణయ్య ఎంతో చేరువగా ఉండేవారు. వైఎస్సార్ దృష్టికి తీసుకెళ్లి ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యేలా చేశారు. అయితే.. రాష్ట్ర విభజన తర్వాత ఆర్.కృష్ణయ్య తెలంగాణకే పరిమితం అయ్యారు. అలాంటి ఆర్.కృష్ణయ్యను ఏపీ నుంచి రాజ్యసభ పంపడం ద్వారా బీసీ ట్రంప్ కార్డును తెరమీదకు తీసుకురావాలనే ఎత్తుగడ వైఎస్ జగన్ వేశారంటున్నారు. ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేయడం జగన్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమే అంటున్నారు.

## ఉంగుటూరు నియోజకవర్గంపై వరాల జల్లులు

(మొదటి పేజీ తరువాయి)

దశాబ్దంన్నర తరువాత అదే ప్రదేశంలో సభ

ఈనెల 16న గణపవరం వచ్చిన వైఎస్సార్ తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అదే ప్రదేశంలో ఏర్పాటుచేసిన సభావేదిక నుంచి ఉంగుటూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా ఈప్రాంతంలో ఆక్వా రైతాంగానికి మేలు చేసేలా యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకే పదెకరాల రైతులకు విస్తరిస్తున్నట్లు ప్రకటించి ఆక్వా రంగానికి ఊపిరి పోశారు. ఎమ్మెల్యే వాసుబాబు ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సబ్సిడీ విద్యుత్ పరిమితి ఐదెకరాల నుంచి పదెకరాలకు విస్తరించి ఎక్కువ మంది ఆక్వా రైతులకు మేలు చేయాలని కోరగా తక్షణమే ఆమోదిస్తున్నట్లు జగన్ ప్రకటించారు.


దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న గణపవరం బొబ్బిలి వంతెనతోపాటు ఏలూరు కాల్వపై మరో మూడు వంతెనల నిర్మాణానికి అనుమతించారు. గణపవరం మండలాన్ని భీమవరం డివిజన్‌లోకి మార్చడం, నియోజకవర్గంలో ఆరు 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, కొల్లేరు రీసర్వే, కొల్లేరులో కాంటూర్ నిర్మాణం, కొల్లేరుకు చెందిన 4 గ్రామాల్లో ఏటా తలెత్తే వేసవి దాహార్తిని తీర్చడానికి సమ్మర్‌స్టోరేజి ట్యాంకుల ఏర్పాటు తదితర వాసుబాబు కోరినవన్నీ మంజూరు చేస్తున్నట్లు సభాముఖంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. వరాల జల్లుతో ఈ ప్రాంతంపై వైఎస్ కుటుంబానికి ఉన్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎమ్మెల్యే దురుసుగా దుర్భాషాలాడటం బాధాకరమైన విషయం : హనుమంత రెడ్డి



వినుకొండ మే 18(ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ పట్టణంలోని ఇందిరానగర్ లో దాదాపు 16 గంటల పాటు కరెంటు సప్లై లేక ఇబ్బందులు పడుతున్నట్లు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మదర్ వలి వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన యవద్రా నువ్వు గంటలు లెక్కేసి చెప్తునవ్వు కరెంటు లేదని అంటూ దుర్భాషాలాడటాన్ని సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఖండిస్తున్నట్లు పార్టీ జిల్లా నాయకులు హనుమంత రెడ్డి, పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, యమ్ ఐ యమ్ పార్టీ నాయకులు బాజీద్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. సోమవారం రాత్రి 2 గం. నుండి మంగళవారం సాయంత్రం 6గం. వరకు వినుకొండ పట్టణం ఇందిరా నగర్లో కరెంటు లేక వృద్దులు, పిల్లలు, గుండె జబ్బు రోగులు ఇబ్బదులు పడ్డారు. ఈవిషయంన్నీ అదేప్రాంతంలో నివాసం వుంటూన్న మదర్ వలి ఎమ్మెల్యే ద్రుష్టి కి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నినించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే దురుసుగా మాట్లాడుతూ యవద్రా అంటూ సంభోదించడం బాధాకరమైన విషయమని అన్నారు. గడప గడపకు ప్రభుత్వ జరుగుతున్న తరుణములో ఆయన ఈవిధంగా మాట్లాడటం సమంజసంకాదని చెప్తున్నాము. ఆయన ఇప్పటి వరకు 5సార్లు నియోజకవర్గంలో పలు సందర్భాలలో దురుసుగా ప్రవర్తించడం, మాట్లాడటం జరిగిందని దుయ్యబట్టారు. మొదటగా బొల్లాపల్లి యమ్ ఆర్ ఓ ను ఆ తర్వాత 2 సార్లు విలేఖరులు తదుపరి రైతు గడిపూడి నరేంద్రను, ఇప్పుడు సీపీఎం పార్టీ ముస్లిం నాయకులు మదార్ వలిని తులనాడటం జరిగింది. మదర్ వలికి, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని సీపీఎంపార్టీ డిమాండ్ చేస్తున్నది. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయాల్సివస్తుందని హెచ్చరిస్తున్నాము. సమావేశంలో మదర్ వలి, గుంజరి బుజ్జిలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే కరణం బలరామ్




చీరాల, మే 18, ప్రజాపాలన : అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్మాణాలు చేపట్టాలని, ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే కరణం బలరాం ఆదేశాలు జారీ చేశారు. చీరాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌసులో, అభివృద్ధి పనులపై శాసనస భ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు. పలు అభివృద్ధి పనులు ఆలస్యమెందు కయ్యాయని అధికారులను ప్రశ్నించారు. వాటిని వేగవంతం చేయాలని సూచించారు కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాస రావు,మునిసిపల్ డి ఇ ఏసయ్య,పంచాయితీరాజ్ డి ఇ శేషయ్య, ఆర్ అండ్ బి.డి. ఇ. నరసింహులు వేటపాలెం ఎంపీడీఓ నేతాజీ, ఇరిగేషన్ డి.ఇ.ప్రసాద్, ఏ.ఇ.లు నాగేంద్రం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కోడెల శివరామ్




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు భరోసా ఇవ్వడంలో తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి ఎనలేనిదని తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరాం కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని 1.. 2.. వార్డుల నందు పట్టణ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరావ్ు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి యువ నేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పనిచేసే క్రియాశీలక సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తని పార్టీ తమ కుటుంబ సభ్యుల గా భావించి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఇవ్వడం నిజంగా సాహసోపేత నిర్ణయం అనీ తెలిపారు. అంతేకాకుండా ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని యువ నేత కోడెల శివరాం కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆన్లైన్ ద్వారా క్రియాశీల కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణపార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, 1 వార్డు పార్టీ కార్యదర్శి అంకళ్ళ నారాయణ, 2 వ వార్డు పార్టీ అధ్యక్షుడు పసుపులేటి లింగేశ్వరరావు, 2 వ వార్డు పార్టీ కార్యదర్శి మల్లేశ్వరరావు, మక్కపాటి సుధాకర్, యం, వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కమిటీ మాజీ డైరెక్టర్ రాంబో బుడే, మాజీ కౌన్సిలర్ కేతావత్ పున్నయ్య నాయక్, పోతుగంటి నరసింహా రావు, బండారు నాగరాజు, దర్శి సురేష్, డాక్టర్ హనుమంతరావు, గాలి ఆంజనేయులు, షేక్ నాగులు, నూర్ బాషా సుబాని, కంబాపు సుబ్బారావు, నూర్ బాషా ఖాజా జాని, తాళ్లూరి వాణి, అంబడిపుడి ఝాన్సి, సొప్పాల సామ్రాజ్యం, టాక్టర్ సుబ్బారావు, మద్దిగుంట నరసింహారావు,శివరాత్రి శ్రీను, యెబ్బిలి లక్ష్మి, అంజయ్య, మండ్ల రంగా, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రవాణా శాఖ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రోడ్డు భద్రత వర్చువల్ సమావేశం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 18.(ప్రజాపాలన ప్రతినిధి) :రవాణా శాఖ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రోడ్డు భద్రతా వర్చువల్ సమావేశం పాల్గొన్న రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు వివిధ జిల్లాల్లో పాల్గొన్న రీజినల్ కమిటీ సభ్యులు.ది.18.5 2022 న రవాణా శాఖ రాష్ట్ర కార్యాలయమునుండి రోడ్డు భద్రత పై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రోడ్డు సేఫ్టీ యన్ జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ యన్. జి. ఓ రాష్ట్ర కార్యాలయకేంద్రఐన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లో పాల్గొన్నారు.రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రాంతీయ అధ్యక్షులు వివిధ జిల్లాల్లో పాల్గొన్నారు. విజయనగరం జిల్లా లో మజ్జి అప్పారావు, విశాఖలో కొల్లి నూకా రెడ్డి, అమలాపురం లో రామారావు, యన్. టి. ఆర్. జిల్లాలో రామమోహనారావు కడపజిల్లా లో దండు వెంకట సుబ్బయ్య, నెల్లూరు జిల్లాలో చెక్క కుమార్ కర్నూలు జిల్లాలో సింగంశెట్టి గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు అని అందులో భాగంగానే ఈ వర్చువల్ సమావేశం అని రాష్ట్రరవాణా శాఖ మంత్రి పినిపి విశ్వరూప్ గారి సారధ్యంలో మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది అని పేర్కొన్నారు. మా యన్ జి. ఓ ముఖ్యంగా రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ కి ప్రాధాన్యత ఇస్తోంది అని అన్నారు.

## దళిత మహిళపై వైసీపీ దాడి



గోకవరం ప్రజాపాలన మే 18: తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్, సి సెల్ సెక్రటరీ గునిపే భరత్ . గుంటూరు జిల్లా తాటికొండ మండలం కంతేరు గ్రామం లో వెంకాయమ్మ అనే దళిత మహిళ స్థలం ఆక్రమణ కు గురి అయినందుకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని దీనిపై గుంటూరు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం లో ఫిర్యాదు చేసి మీడియాతో మాట్లాడుతూ... జగన్ పాలన ఏడ్చినట్లు ఉందని, తన ఆక్రోశాన్ని వెళ్లగక్కింది. మళ్లీ 'చంద్రబాబే సీఎంగా గెలుస్తాడని కావాలంటే నాకున్న ఎకరంనర పొలం పందెం పెడతానని 'ఈ ప్రభుత్వం నాకు పింఛన్ కూడా కట్ చేసిందని' కరెంటు బిల్లు 18000 చూపి పథకాలను రద్దు చేసిందని తన బాధ వెల్ల గక్కి నందుకు .. అదేరోజు సదరు మహిళ ఇంటికి వైసిపి కార్యకర్తలు వెళ్లి ఇంట్లో వస్తువులు పగలగొట్టి ,ఆమెపై దాడి చేసి ,గాయపరిచారు. దుర్భాషలాడుతూ కాళ్లతో తన్ని ,ఆమె గొంతును ఆమె పైట కొంగు చీరతో నులిమి చంపే ప్రయత్నం చేసినారు. ఆమె జాకెట్ సైతం చించారు . ఆమె డయాలసిస్ రోగం తో బాధ పడుతుంది . సదరు విషయమై ఏపీ మహిళా కమిషన్ వాసిరెడ్డి పద్మ ఇంతవరకు స్పందించలేదని. ఆమె ఎక్కడుందని తెలుగుదేశం పార్టీ విమర్శించింది. వైసిపి ప్రభుత్వం దళితులకు పెద్ద పేట వేసిందని గొప్పలు చెప్పుకుంటూ... మరోప్రక్క దళితులపై దాడులు చేస్తోంది .వెంటనే నిందితులపై తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని , ఆమెకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని ,లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ , రాష్ట్ర దళితులు తీవ్ర నిరసనలు తెలియజేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది.

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి: కలెక్టర్ పి. ప్రశాంతి



వీరవాసరం, మే18 (ప్రజాపాలన ప్రతినిధి) :జగనన్న గృహనిర్మాణాలలో అలసత్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. వీరవాసరం మండలం వీరవాసరం తహశీల్దార్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో బుధవారం జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు మంజూరైన ప్రతి ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మండలంలో ఉన్న 30 లేఅవుట్ల ప్రగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో 1710 ఇళ్లు మంజూరయ్యాయని వీటిలో 1305 రిజిస్ట్రేషన్లు జరిగాయని అందులో 567 గ్రౌండింగ్ జరిగాయని 263 పూర్తి అయ్యి మండల ప్రగతి 34 శాతం ఉందని గృహనిర్మాణ ఈఈ బి. వెంకటరమణ కలెక్టరుకు వివరించారు. దీనిపై కలెక్టరు అసహనం వ్యక్తంచేస్తూ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ఈనెల ఆఖరుకు కనీసం 50 శాతం ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. పూర్తయిన ఇళ్లు గృహ ప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని ఆమె సూచించారు. ఓటియస్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని ఆమె ఆదేశించారు. డాక్యుమెంట్ల స్కానింగ్, డిజిటల్ సైన్ త్వరితగతిన పూర్తిచెయ్యాలని ఆమె సూచించారు. ప్రతి రోజు సచివాలయంలో ఓటియస్ పనులు జరగాలని ఓటియస్ పై ప్రత్యేకశ్రద్ధ పెట్టి పనిచెయ్యాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ఈఈ బి.వెంకటరమణ, మండల ప్రత్యేక అధికారి దుర్గేష్ , తహశీల్దారు యం.సుందరరాజు, ఎంపీడీవో శ్యామూల్, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ వార్డ్ లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ జయరామ్



నందిగామ మే 18ప్రజాపాలన ప్రతినిధి: మేజర్ పం చాయతీ మునిసిపల్ కమిషనర్ జయరామ్ 15 వ వార్డు లో బుధవారం పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా వార్డులో పరిశుభ్రత కాలువలు దోమలకు ఫాగింగ్ తడి చెత్త పొడి చెత్త తదితర అంశాలపై ప్ర జలకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో శా నిటరీ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ వార్డు కౌన్సిలర్ ప్రజ లు తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్ కేసులను చేధించిన పోలీసులు

**పలువురు పోలీసులకు ప్రశంసాపత్రాలు**



నందిగామ మే18 ప్రజా పాలన ప్రతినిధి ఇటీవల కా లంలో ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు వ్య క్తు లు దొంగతనా లు గంజాయి అక్రమ రవాణా పొలంలో విద్యుత్ మో టార్లు ఇలాంటివి ఈ మధ్య కాలంలో త రచుగా చూ స్తూఉన్నాం. ఇలాంటి సంఘటనే ఇటీ వల కాలంలో జరిగింది వివరాల్లోకి వెళితేపెండ్యాల ఎంపీపీ స్కూల్ హెచ్ ఎం గా పనిచేస్తున్న కృష్ణవేణి మెడలో 9వ తేదీ ఆటోడ్రైవర్ అమెను చంపుతానని బెదిరించి ఆమె మెడలోని 40 గ్రాముల నానుతాడు ను, 8 గ్రాముల చై న్ తెంపుకుని వెళ్లగా కృష్ణవేణి ఫి ర్యాదు మేరకు పోలీ సులు దర్యాప్తు చేపట్టారు బా లాజీ, ప్రవీణ్ కుమార్ అ నే ఇద్దరు వ్యక్తులను అదు పులోకి తీసుకుని వారి వద్ద నుంచి లక్షా 44 వేల రూ పాయల విలువైన వస్తువుల రికవరీ చేసినట్లు తెలిపా రు.అదేవిధంగా కంచికచర్ల పట్టణానికి చెందిన మహా లక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు తాడేపల్లి కి చెందిన షేక్ సుభాని, నవీన్ కుమార్ అనే ఇద్దరు వ్య క్తులను అదుపులోకి తీసుకు ని వారి వద్ద నుండి 24 గ్రాముల బంగారు ,స్పోర్ట్స్ బై క్ స్వాధీనం చేసుకున్న ట్లు డిసిపి తెలిపారు ప్రతిభ చూపించిన పోలీస్ సి బ్బంది అభినందించి రివార్డ్ అం దజేశారుఈ కార్యక్ర మంలో ఏసీపీ నాగేశ్వరరెడ్డి, రూ రల్ సిఐ.నాగేం ద్రకు మార్,పట్టణ సిఐ కనకరావు, య స్ఐ.సుబ్రహ్మణ్య, సోమేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## గడపగడపకు వైసీపీ ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 18 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో చిల్లకల్లు గ్రామంలో గడపగడపకు మన ప్ర భుత్వం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప ర్యటించి ప్రభుత్వ పనితీరు ను ప్రజలను స్వయంగా ఆడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏ గడపకు వెళ్ళిన ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నారు అని, ప్రతి ఒక్కరూ సం క్షేమ పథకాలు నేరుగా అందడం పట్ల సంతోషం వ్య క్తం చేస్తున్నారు అని, గతంలో ఏనాడూ లేని విధంగా మా కుటుంబానికి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్ష యాభై వేల రూపాయలు లబ్ధి పొందామని ఒక సోదరి చెప్పుతుంటే అమె ముఖంలో కనబడిన ఆనం దం చూస్తే ప్రభుత్వ పనితీరు అద్భుతం గా ఉందని అ ర్థం చేసుకోవచ్చు అని, గ్రామాల్లో ఇంత గొప్ప స్పందన చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అనుకూల మీడియా ద్వా రా దుష్ప్రచారం చేస్తున్నారని కానీ ప్రజలు గమనిస్తు న్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆ ర్సిపి నాయకులు ,తాసిల్దార్ వైకుంఠం వైద్యాధికారి అ నిల్ వరలక్ష్మి ఎంపీడీవో కార్యాలయ ఏవో రాజు ,మ హిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల,తదితర ము ఖ్యనాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల మే 18 ప్రజాపాలన ప్రతినిధి: మండలప రిధిలో పరిటాల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాగంటి వినయ్ భూషణ్ మాతృమూ ర్తి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావుపాల్గొని ,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఅనంత రం చెవిటికల్లు గ్రామంలో మలజీ వెంకటేశ్వర్లు ఇటీవ ల మరణించడంతో బుధవారం వారి కుటుంబ సభ్య లను ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నా రు.

## ఘనంగా శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం 21 వ వార్షికోత్సవ వేడుకలు



పల్నాడు జిల్లా.మే 18.(ప్రజాపాలన ప్రతినిధి):నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం 21వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబుకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో పాల్గొన్న డా.చదలవాడ స్వామి వారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలు జరిగిన తీరును పరిశీలించి ఆలయ కమిటీ సభ్యులును అభినందించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగోతు సౌరయ్య,రాష్ట్ర పార్టీ కార్యదర్శి నల్లపాటి రాము, ప్రత్తిపాటి పుల్లారావు,డాక్టర్ బ్రహ్మేశ్వర రావు,డాక్టర్ శ్రీరామినేని సుధీర్,అనిల్,నరసింహారావు,సుభాని,సంజీవరావు గ్రామ పెద్దలు, నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతి.. నిరాశ్రయులైన ఐదు కుటుంబాలు



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :పి.గన్నవరం మండలం గంటిపెదపూడిలో అగ్నిప్రమాదం సంభవించింది. అరిగెలవారి లంకలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై అరిగెల పెద తాతారావు, అరిగెల సుబ్బారావు, అరిగెల వెంకటేష్, అరిగెల బండోడు మొదలగు వారి ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా ఐదు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. సుమారు ఆరు లక్షల మేర ఆస్థినష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో డాక్యుమెంట్లు, బంగారం కూడా పూర్తిగా కాలిపోయినట్లు బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు..




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన


సంపాదకీయం

గురువారం 19, మే 2022

## అనుకొన్నదొకటి! అయినదొకటి!

అవును. ఉక్రెయిన్ విషయంలో రష్యాకు ఎదురైన అనుభవం ఇదే! పొరుగింటి ఉక్రెయిన్ 'నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్' (నాటో)కు దగ్గరవుతుండడంతో, భద్రతకు ముప్పు ఉందంటూ రష్యా యుద్ధానికి దిగింది. అమెరికా అగ్రాధిపత్య బాహువుల్లోకి పొరుగు దేశాలు చేరకుండా తమ సైనికచర్య అడ్డుకుంటుందని రష్యా భావించింది. తీరా అందుకు సరిగ్గా వ్యతిరేకంగా జరుగుతోంది. ఉక్రెయిన్ లొంగకపోగా, ప్రచ్ఛన్నయుద్ధ కాలం నుంచి తటస్థంగా ఉన్న ఫిన్లాండ్, స్వీడన్ సైతం 'నాటో'కు దగ్గరవుతున్నాయి. ఆ దేశాల ప్రకటనలు, వాటి సభ్యత్వానికి పెరుగుతున్న మద్దతు చూస్తే రష్యా అభీష్టానికి భిన్నంగా 'నాటో' బలపడుతోందన్న మాట. యుద్ధాన్ని ఆపాల్సిన పాశ్చాత్య దేశాలేమో చిత్తశుద్ధితో ఆ ప్రయత్నం చేయకపోగా, ఉక్రెయిన్‌కు మరింత ఆయుధ సంపత్తి తరలిస్తూ, అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. వెరసి, సులభంగా నివారించదగ్గ యుద్ధం ఓ అంతులేని కథగా, పలు ఆర్థిక పర్యవసానాలతో ప్రపంచానికి వ్యథగా మారింది. ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో భాగమైన ఎస్తోనియా, లాత్వియా, లిథువేనియాలు 2004 లోనే 'నాటో'లో చేరాయి. 200 ఏళ్ళుగా సైనిక కూటములకు దూరంగా, తటస్థంగా ఉన్న స్వీడన్ సైతం ఇప్పుడు 'నాటో'కు వెలుపల ఉంటే, రష్యా నుంచి భద్రతకు ముప్పనే పరిస్థితికి వచ్చింది. ఫిన్లాండ్, ఆ వెంటనే స్వీడన్ 'నాటో' వైపు మొగ్గడంతో కొన్ని దశాబ్దాలుగా ఎన్నడూ లేనట్టు ఈ సైనిక కూటమి విస్తరిస్తోంది. నిజానికి, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ 2019లో 'నాటో' బ్రెయిన్‌డెడ్ అవుతోందని వ్యాఖ్యానించారు. 'నాటో' దేశాలకు రష్యా నుంచి రక్షణ అవసరమైతే ట్రంప్ సారథ్యం లోని అమెరికాను నమ్మలేమనే భయాల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. తీరా మూడేళ్ళలో పరిస్థితి మారిపోయింది. 'నాటో'లోని 30 దేశాల్లో 8 మాత్రమే నిరుడు తమ జీడీపీలో 2 శాతాన్ని రక్షణకు ఖర్చు చేశాయి. కానీ, ఇప్పుడు ఆ దేశాలన్నీ రక్షణ వ్యయాన్ని బాగా పెంచేశాయి. స్వీడన్ ప్రధాని అన్నట్టు ఈ ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలుపెట్టడానికి ముందు 'నాటో' వేరు. ఇప్పుడు వేరు. మాస్కోకు భయపడి ఏళ్ళ తరబడి చేతులు ముడుచుకు కూర్చున్న పొరుగు దేశాలు రెండూ రష్యాకు తగిలిన తాజా ఎదురుదెబ్బలతో ఇప్పుడు ధైర్యంగా రెక్కలు చాస్తున్నాయి. ఫిన్లాండ్, స్వీడన్‌ల చేరికతో బాల్టిక్ సముద్ర ప్రాంతాన్ని కాపాడుకోవడంలో 'నాటో' బలం పెరుగుతుంది. అక్కడ రష్యా బలగాలకు కేంద్రమైన కలినిన్‌గ్రాడ్ దిగ్బంధమైనట్లవుతుంది. నిజా నికవి ఇప్పటి దాకా కూటమిలో చేరలేదన్న మాటే కానీ, సన్నిహిత భాగస్వాములుగా మెలిగాయి. కూటమిలో చేరిక వల్ల ఒప్పందంలోని 5వ ఆర్టికల్ కింద సభ్యదేశాల్లో ఏ ఒక్కదానిపై దాడి జరిగినా, అన్నింటి పైనా జరిగినట్టే భావించి, ఇతర దేశాలన్నీ రక్షణకు కదలి వస్తాయి. అయితే, దీనికి కొన్ని బాలారిష్టాలు లేకపోలేదు. 'నాటో' సభ్యదేశమైన టర్కీ కొత్తగా ఈ రెండు దేశాలకు సభ్యత్వమివ్వ డాన్ని వ్యతిరేకిస్తోంది. తీవ్రవాద సంస్థలకు స్వీడన్ పెంపుడు కేంద్రమని ఆరోపిస్తోంది. కూటమి విస్తరణపై జర్మనీ, ఫ్రాన్స్‌లు ఆచితూచి మాట్లాడుతుంటే, రష్యాతో అనుబంధమున్న హంగరీ తన వైఖరి స్పష్టం చేయలేదు. అలాగని రష్యాను బలహీనపరచడానికి అంది వచ్చిన అవకాశాన్ని అమెరికా, దాని అనుంగు దేశాలు అంత తేలిగ్గా వదులుకోవు. అలా 'నాటో' బలోపేతం కావడానికి రష్యా పరోక్ష కారణమవుతోంది. 'నాటో' విస్తరణ ఇప్పటికే ఐరోపాలో ఉద్రిక్తతల్ని పెంచుతోంది. ఇన్ని రోజులుగా యుద్ధం చేస్తున్నా, ఉక్రెయిన్ గడ్డపై రష్యా ఘన విజయాలను నమోదు చేయలేకపోయింది. రాజధాని కీవ్ ఇప్పటికీ చేజిక్కలేదు. కీలకమైన ఖార్కివ్ పట్టణ శివారు ప్రాంతాలపై ఆధిపత్యం సంపాదించినా, గత వారం అక్కడ నుంచీ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రస్తుతం డాన్‌బాస్ ప్రాంతంలో తన పట్టును విస్తరించడానికి చూస్తున్నా, ఉక్రెయిన్‌కు అందుతున్న అపార ఆయుధ సంపత్తితో అదెంత వరకు సాధ్యమో చెప్పలేం. 'నాటో' పైనా ఊహించినదానికి విరుద్ధంగా జరగడంతో, రష్యా తన స్వరం మార్చుకోక తప్పలేదు. ఫిన్లాండ్, స్వీడన్‌ల నిర్ణయం నేరుగా ముప్పు అనుకోవట్లేదని అనాల్సి వచ్చింది. కాకపోతే ఆ దేశాల్లో గనక 'నాటో' మిలటరీ మౌలిక సదుపాయాలను విస్తరిస్తే, తప్పకుండా తగురీతిలో జవాబిస్తామని బింకం చూపింది. బాల్టిక్‌లో అణ్వస్త్రాలను మోహరిస్తామంటూ మాస్కో బెదిరిస్తోంది కానీ, అసలు యుద్ధమంతా సైబర్ దాడులు, తప్పుడు సమాచార వ్యాప్తి ద్వారానే జరిగే సూచనలున్నాయట. మూడు నెలల క్రితం మొదలుపెట్టిన యుద్ధాన్ని ఎలా ముగించాలో తెలియక రష్యా అస్తుబిస్తు అవుతుంటే, 1949లో ఆరంభమైన 'నాటో'కూ కొన్ని సమస్యలున్నాయి. ఉక్రెయిన్‌కు 40 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీ పట్ల అమెరికన్ పార్లమెంట్‌లో భిన్నస్వరాలు వచ్చాయి. రష్యా నుంచి నాటో దేశాలను రక్షించేది లేదని గతంలో అన్న ట్రంప్ లాంటి వారెవరో ఈసారి దేశానికి 47వ అధ్యక్షులైతే ఇబ్బందే. గత నెల ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల్లో మరైన్ లీ పెన్ ఓడినా, ఐరోపాలో నాటో వ్యతిరేకత ఇంకా తగ్గనే లేదు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సిన ఇటలీలో సైతం ఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపాలనీ, రక్షణ వ్యయం పెంచాలనీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను అధిక శాతం ఓటర్లు వ్యతిరేకిస్తున్నారు. అంటే, రష్యాను అడ్డుకోవాలి అనుకుంటున్న 'నాటో' ముందుగా అంతర్గత బలహీనతలపైన దృష్టి పెట్టక తప్పదు. ఆ సంగతి ఎలా ఉన్నా... ఉక్రెయిన్ పుణ్యమా అని 'నాటో' పునరుజ్జీవనం ఐరోపాలోనూ, ప్రపంచంలోనూ పెద్ద పరిణామమే!

# వ్యక్తిపూజకు ఏ పార్టీ అతీతం?



చెట్టుకూకటి వ్రేళ్లతో కూలిపోయిన తర్వాత, దశాబ్దాలుగా భవనం చెదలు పడుతూ శిథిలమైన పిదప, జెండాలు వెలిసిపోయిన తర్వాత, నినాదాలు నూతిలో గొంతుకల్లా మారిన తర్వాత, పూర్వీకుల ఆత్మలు ఘోషలు ప్రతిధ్వనించడం ఆగిన తర్వాత భవిష్యత్ మళ్లీ చిగురిస్తుందా? సమాధుల మధ్య సెల్ఫీలు దిగడం చైతన్యం రగిలిస్తుందా? అన్న చింతనలో దేశంలో పలు రాజకీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనది కాంగ్రెస్ పార్టీ. ఇటీవల ఉదయపూర్‌లో జరిగిన చింతన శిబిరంలో కాంగ్రెస్‌లో 400 మంది ప్రధాననేతలు ఆరు శిబిరాలుగా విడిపోయి కాంగ్రెస్‌ను పీడిస్తున్న అంశాలపై చర్చలు జరిపారు. కాని ఈ చర్చల ఆధారంగా తీసుకున్న నిర్ణయాల మూలంగా కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనం చెందుతుందా? అన్న ఆలోచన మాత్రం నేతల మనసును ఇంకా పట్టి పీడిస్తోంది. అసలు కాంగ్రెస్ పార్టీని జడత్వం ఎందుకు ఆవరించింది? ఎన్నికల్లో ఆ పార్టీ వరుస పరాజయాలు ఎందుకు ఎదుర్కొంటోంది? ఎన్నికల్లో పరాజయాలు ఏ పార్టీకైనా సాధారణమే. కాని ఒక పార్టీగా కూడా కాంగ్రెస్ ఎందుకు మనుగడ సాధించలేకపోతోంది? సంస్థాగతంగా, నిర్మాణాత్మకంగా, నాయకత్వ పరంగా, వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం లభిస్తున్న పార్టీగా, నిత్యం క్రియాశీలకంగా జనంలో తిరిగే నాయకులున్న పార్టీగా ఒక పార్టీ బలంగా ఉంటే అది ఎప్పుడో ఒకప్పుడు, ఎక్కడో ఒక చోట అధికారంలోకి వస్తుంది. కాని పార్టీ మూల స్వరూపమే చేవచచ్చినట్లు ఉంటే, జనం మనసుల్లో కనీసం బలమైన ప్రతిపక్షంగా కూడా కనపడకపోతే దానికి సమూలంగా మరమ్మతులు చేయడం అవసరం. రెండు నెలల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలను ఎద్దేవా చేస్తూ 'మీరు వందేళ్లయినా అధికారంలోకి రాదలుచుకోనట్లు కనపడుతోంది' అని వ్యాఖ్యానించారు. 'ఈ వందేళ్లూ మేము అధికారంలో ఉండేందుకు సన్నద్ధంగా ఉన్నాం' అని ఆయన అన్నారు. 'ఈ దేశంలో బలమైన ప్రతిపక్షం లేకపోవడం అనేది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరం కాదు' అని కేంద్ర మంత్రి, బిజెపి మాజీ అధ్యక్షుడు నితిన్ గడ్కరి కూడా తర్వాత వ్యాఖ్యానించారు. ఒక ప్రధానమంత్రి, ఒక సీనియర్ కేంద్రమంత్రి కూడా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వాపోతున్నారంటే ఆ పార్టీ తనను తాను అంతరించి పోకుండా కాపాడుకోవడం ముఖ్యమనుకోవాలి. నిజానికి 2014లో ఘోర పరాజయం చెందినప్పుడే కాంగ్రెస్ తీవ్రంగా ఆత్మ విమర్శ చేసుకుని ఉంటే, పార్టీ శ్రేణులు, నేతలు కకావికలు కాకుండా కాపాడుకుని ఉంటే ఇవాళ ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు. కాని పార్లమెంట్‌లో మోదీ విమర్శించినట్లు కాంగ్రెస్ 2014లో ఎక్కడున్నదో అక్కడే ఉన్నది. ప్రజలు తమంతట తాము మోదీ పాలన పట్ల విసిగెత్తి పోయి తమకు అధికారాన్ని అప్పగిస్తారన్న భ్రమలో కాంగ్రెస్ ఉన్నట్లున్నదని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా అన్నారు. ఉదయపూర్ చింతన శిబిరంలో తీసుకున్న నిర్ణయాల్లో ప్రత్యేకత ఏమీ లేదు. జనం అభిప్రాయాలు సేకరించి అధిష్టానానికి నివేదించేందుకు, ఎన్నికలు నిర్వహించేందుకు, జాతీయ స్థాయిలో శిక్షణ నిచ్చేందుకు మూడు విభాగాలు ఏర్పర్చాలని నిర్ణయించినట్లు ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకటించింది. అంటే ఇంతవరకూ ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోకుండానే పార్టీని నిర్వహిస్తున్నారా? అసలు ప్రజలు బిజెపికి, ముఖ్యంగా మోదీకి ఎందుకు ఓటు వేస్తున్నారో కాంగ్రెస్ పార్టీ తెలుసుకుంటే సరైన జ్ఞానోదయం లభిస్తుంది. ఎన్నికల నిర్వహణ అనేది నిరంతరం జరగాల్సిన పని. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ఎన్నికల యాజమాన్యం గురించి జాతీయ స్థాయిలో ఆలోచించడం లేదనే విషయం ఈ నిర్ణయంతో తేటతెల్లమవుతోంది. ఇక జాతీయ స్థాయిలో శిక్షణ ఎవరికి ఇస్తారు? విచిత్రమేమంటే కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు 50 ఏళ్లు దాటిన వారేనని ఉదయపూర్ డిక్లరేషన్‌లో అంగీకరించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా, చివరకు ఉదయపూర్ సదస్సులో పాల్గొన్న వారిని చూసినా 50 ఏళ్లు దాటిన వారే. ఇప్పటికైనా సదస్సులో తీర్మానించినట్లు అన్ని పదవుల్లో 50 శాతం 50 ఏళ్ల లోపు ఉన్న వారికి కేటాయించగలిగితే బాగుంటుంది. అయినప్పటికీ మిగతా సగం పదవుల్లో మరణించేంతవరకూ కాంగ్రెస్ చూరును పట్టుకు వ్రేళ్లాడడానికి కురువృద్ధులు సిద్ధంగానే ఉంటారు. ఒక కుటుంబానికి ఒక పదవి అన్న నిబంధన కూడా హాస్యాస్పదంగా ఉన్నది. అయిదేళ్ల పాటు పార్టీకి పనిచేసిన కుటుంబ సభ్యులకు ఈ నిబంధన వర్తించదనడంతో గాంధీ కుటుంబ సభ్యులతో సహా మెజారిటీ నేతల పిల్లలు, సతీమణులు పార్టీలో పదవులు కొట్టేస్తూనే ఉంటారు. అయినా కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకడితే కదా పదవుల గురించి మాట్లాడాల్సింది.. ఉదయపూర్ సదస్సులో తీసుకున్న నిర్ణయాల్లో అత్యధికం ప్రాధాన్యతా ప్రాతిపదికగా తీసుకోలేదేమో అని అనిపిస్తుంది. తమకు జనంతో సంబంధాలు లేవని రాహుల్ గాంధీ స్వయంగా చెప్పుకోవడం, ఇప్పటికైనా నిత్యం ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహిం చడం ముఖ్యమని ప్రకటించడం, పార్టీలో అన్ని విభాగాల్నీ పునర్వ్యవస్థీకరించాలనుకోవడం మాత్రమే వాస్తవ ప్రాతిపదికగా తీసుకున్న నిర్ణయాలు కావచ్చు. సామాజిక న్యాయానికి సంబంధించి కొప్పులరాజు కీలక పాత్ర పోషించిన కమిటీ అనేక ప్రధాన సూచనలు చేసింది. 'ఎస్‌సి, ఎస్‌టి, ఓబీసీ, మైనారిటీలకు పార్టీలో 50 శాతం పదవులు కేటాయించాలి. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లను సమర్థించాలి. అప్పుడే ఈ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం కలుగుతుంది' అని కొప్పుల రాజు తన కమిటీ ప్రతిపాదనలను మీడియాకు తెలియజేశారు. కాని ఉదయపూర్ డిక్లరేషన్‌లో ఈ సిఫారసులకు ఎక్కడా స్థానం కల్పించలేదు. నిజంగా కాంగ్రెస్ అగ్రనేతలు కనుక ఈ ప్రతిపాదనలను అంగీకరించి ఉంటే దేశంలో ఒక అద్భుతమైన మార్పుకు ఆస్కారం ఏర్పడి ఉండేది. కాని వాటిని పట్టించుకోకపోవడం ద్వారా అసలు సిసలైన సామాజిక న్యాయానికి, మార్పులకు తాము సిద్ధంగా లేమని కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించినట్లయింది. నిజానికి ఈ సామాజిక న్యాయం కాంగ్రెస్ వల్ల లభించదని ప్రజలు భావించినందువల్లే కాంగ్రెస్ దెబ్బతిన్నదన్న విషయం ఆ పార్టీ నేతలు గమనించడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన నేత నాయకత్వంలో ఉండి మొత్తం దేశమంతటా పార్టీని ప్రేరేపించగల, జనాన్ని ఆకర్షించగల స్థితి భారతీయ జనతా పార్టీలో ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీలో లేదు. నిజానికి ఇందిరాగాంధీ హయాంలోనే కాంగ్రెస్ రాష్ట్రాల్లో దెబ్బతినడం ప్రారంభమైంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో ఇందిరాగాంధీ కాలంలోనే కాంగ్రెస్ పరాజయాలు ఎదుర్కొంది. ఆ తర్వాత ఒడిషా, నాగాలాండ్, గోవా, త్రిపుర, ఉత్తరప్రదేశ్, అస్సాం, హర్యానా, మధ్యప్రదేశ్, కేరళ, పంజాబ్ వరుసగా చేజారిపోయాయి. ఇప్పుడు కాంగ్రెస్ కేవలం రెండు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నది. బలమైన ప్రాంతీయ స్థాయి నేతలు కూడా కాంగ్రెస్‌కు కరువయ్యారు. నిజానికి బలమైన నేతలను కాంగ్రెస్ అధిష్టానమే నరుక్కుంటూ వచ్చి, సామాజిక న్యాయానికి తిలోదకాలు ఇచ్చి, వందిమాగధత్వానికి విలువ కల్పించి, చివరకు తన కొమ్మను తానే నరుక్కునే పరిస్థితికి చేరుకుంది. ఇవాళ బిజెపి తర్వాత అత్యధిక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలన కొనసాగుతుండగా, బిజెపిని ఎదుర్కోవడం ఈ పార్టీలకు సైద్ధాంతికంగా చేత కాదని, కాంగ్రెస్ వల్లే చేతనవుతుందని రాహుల్ గాంధీ పలకడం ఉత్తరకుమార ప్రగల్భం కాక మరేమవుతుంది? విచిత్రమేమంటే కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించే నరేంద్రమోదీ కూడా ఇప్పుడు కాంగ్రెస్ దారిలోనే తన పార్టీని నడిపిస్తున్నారేమో అనిపిస్తోంది. కాంగ్రెస్‌లో వ్యక్తిపూజను పరాకాష్టకు చేర్చిన ఇందిరాగాంధీ లాగా మోదీ కూడా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు అస్సాంకు చెందిన కాంగ్రెస్ నేత, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరించిన దేవకాంత బారువా 'ఇందిరాయే ఇండియా, ఇండియాయే ఇందిరా' అని ప్రకటించి భక్తి పారవశ్యంలో తేలిపోయారు. ఆ సంస్కృతినే తర్వాతి కాలంలోనూ కాంగ్రెస్ నేతలు ప్రోత్సహించారు. రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ హయాంలో కూడా ఇదే సంస్కృతి కొనసాగింది. గాంధీ కుటుంబమే దేశానికి ప్రథమ కుటుంబమని ప్రకటించిన సీనియర్ కాంగ్రెస్ నేత పిసి చాకో కాంగ్రెస్ పార్టీలో చివరకు ఎవరూ మిగలరంటూ ఆ పార్టీ వదిలిపెట్టి వేరే పార్టీలో చేరారు. ఉదయపూర్ సదస్సులో కూడా కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ప్రియాంకల చుట్టూ తిరగడానికి, వారి అమూల్యమైన వాక్కులు వినడానికే తహతహలాడారు. ఇవాళ నరేంద్రమోదీ కూడా ఇదే వందిమాగధ సంస్కృతిలో కొట్టుకుపోతున్నట్లు కనిపిస్తోంది. దేశంలోనూ, విదేశాల్లోనూ జనం 'మోదీ, మోదీ' అంటుంటే ఆయన కళ్లలో ఆనందం కనిపిస్తోంది. తన చుట్టూ ఉన్న ప్రతి నేతా తనను భజించాలని, తన నామస్మరణ చేయాలని ఆయన భావిస్తున్నట్లు అనిపిస్తోంది. ఇవాళ ప్రతి చోటా మోదీ చిత్రాలే కనపడుతున్నాయి. అన్నిటా మోదీకే ఘనతను ఆపాదిస్తూ ఆయనను వ్యక్తిగతంగా శ్లాఘించడం ముమ్మరంగా మారింది. భారతీయ జనతా పార్టీ అనే సంస్థ కూడా పూర్తిగా మోదీ చుట్టే తిరుగుతోంది. మోదీయే జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ ప్రధాన ప్రచారకుడయ్యారు. కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్ర నేతలు పూర్తిగా అనామకులుగా కనిపిస్తున్నారు. మోదీని ఏ విధంగా సంతోష పెట్టాలో బిజెపి నేతలందరికీ తెలిసినట్లు కనిపిస్తోంది. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి 21 ఏళ్లు, ప్రధానమంత్రి పదవి చేపట్టి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ, ప్రభుత్వాలు ఉత్సవాలు చేసేందుకు సిద్ధపడుతున్నాయి. ఇటీవల 'మోదీఏ20' అన్న పుస్తకంలో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో వ్యాసాలు రాయించి ప్రచురించడమే కాక, విజ్ఞాన్ భవన్‌లో ఉపరాష్ట్రపతి, హోంమంత్రి సమక్షంలో భారీ ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరిపి మోదీపై వ్యక్తిగతంగా ప్రశంసల వర్షం కురిపించారు మొత్తం కేంద్రమంత్రులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ పుస్తకం ప్రజలకు భగవద్గీతలాంటిదని హోంమంత్రి అన్న తర్వాత అవతార పురుషుడు ఎవరో ఆయన చెప్పాల్సిన అవసరం లేకపోయింది. ఇందిర ప్రారంభించిన సంస్కృతి కాంగ్రెస్‌ను చెదలు పట్టించడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. ఇప్పుడదే సంస్కృతి బిజెపిలో ప్రవేశించింది.

## విద్వత్తు లోంచి ...

నేను
విద్వత్తులోంచి ప్రశ్నల ముడులు విప్పి
ఉదయాలని ముస్తాబు చేస్తూ
ఒక నిర్లిప్త నిశీధిలో నుంచి
ఒక నిశ్శబ్ద విప్లవాన్ని జనింప చేశాను .
కాలానికి కళ్లెం వేసి ఆపటం ఎవడి వశం
సూర్యుణ్ణి చేతుల్లో బంధించటం
అజ్ఞాన వారధికి అంకురం వేయడమే .
నిత్యం కాలాన్ని కాగుతున్నపుడు
శ్రమ ఓ పక్క వాడిపోతున్నపుడు
ఫలితం ముక్కలవుతున్నపుడు
కన్నీళ్లు రెక్కలు తొడుక్కున్నప్పుడు
ఎర్రని సూర్యోదయాలు రెపరెపలాడుతాయి
.
కాళ్ళ కింద
కూసింత నేల కూడా పరాయిదైనపుడు
తెలియని గాలానికి చేపలైనపుడు
ఒక ప్రశ్న పదునెక్కుతుంది
ఒక ఉద్యమం తలకెక్కుతుంది
జాత్యహంకారాల అంధకారానికి
చరమగీతం వినబడుతుంది

నిప్పుల్లో కాగిన బతుకులు ఎర్రబడి
ఎరుపు రంగుల్ని ఎగరేస్తాయి
అస్తిత్వపు బాటలు దండోరా మోగిస్తాయి

బతుకున అలసిన క్షణాలు
విద్వత్తులోంచి ధ్వనిస్తాయి
ఒక నిశ్శబ్ద విప్లవంగా యుద్ధం చేస్తాయి

– గవిడి శ్రీనివాస్



# నవరత్నాలతో పేదల జీవితాల్లో సంక్షేమ కాంతులు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన నవరత్నాలు పేద ప్రజల జీవితాలలో సంక్షేమ కాంతులు నింపుతున్నాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 23 వ డివిజన్ - 97 వ వార్డు సచివాలయం పరిధిలోని వీధులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం కోలాహలంగా సాగింది. తొలుత వినాయకుని ఆలయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం చిలుకు దుర్గయ్య వీధి నుంచి పర్యటన ప్రారంభించారు. నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వినతులు స్వీకరించారు. గోవురాజు రామచంద్రారావు వీధి, గోవిందరాజుల నాయుడు వీధి, విష్ణువర్ధన్ వారి వీధి, కాళేశ్వరరావు వీధి, భవానీ వీధి వరకు సాగిన పాదయాత్రలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. వార్డు సచివాలయ పరిధిలోని 895 గృహాలలో, తొలి రోజు 520 గడపలను సందర్శించి లబ్ధిదారులతో ఎమ్మెల్యే మమేకమయ్యారు. ప్రతి ఒక్క గడపకు అందించిన సంక్షేమాన్ని బుక్ లెట్ల ద్వారా లబ్ధిదారులకు వివరించారు. పింఛన్లు సకాలంలో అందుతున్నదీ లేనిది వయో వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, లాయర్లు, అధికారులు, వ్యాపారస్తులు.. ఇలా అన్ని వర్గాల ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. వీటన్నింటిపై యాక్షన్ టేకెన్ రిపోర్టును సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. మెరుగైన పాలనకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై పలు ఫిర్యాదులు అందడంతో సమస్యల పరిష్కారానికి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. మురుగు బయటకు పొంగకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యాక్సినేషన్ డ్రైవ్స్ గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆశావర్కర్లు, హెల్త్ సెక్రటరీలకు సూచించారు. ప్రతీ అంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రపథంలో నిలుపుతున్న జగనన్న ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, జోనల్ కమిషనర్ రాజు, శానిటరీ ఇన్స్ పెక్టర్ బాలాజీ, డివిజన్ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీ, నాయకులు వెన్నం రత్నారావు, శేషన్ మురళి, దవ్మాల మల్లి, ఆత్మకూరి అప్పారావు, నిఖిల్ సూద్, రామ్ పిఎస్ఆర్, కె.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ఐక్యతతో పనిచేసి సేవలందించాలి: కలెక్టర్ 'శివ శంకర్'



నరసరావుపేట, మే 18 (ప్రజాపాలన ప్రతినిధి) : సచివాలయ సిబ్బంది ఒక టీం గా ఉండి ప్రజలకు అవసరమైన సేవలు అందించే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎల్ శివ శంకర్ అన్నారు. బుధవారం ఉదయం కోటప్పకొండ లోని గ్రామీణ అభివృద్ధి సంస్థ శిక్షణ మరియు సాంకేతిక అభివృద్ధి కేంద్రం వద్ద వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులకు వైఎస్ఆర్ బీమా పై శిక్షణ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అలర్ట్ గా ఉండి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో కలిసి సమన్వయంతో పనులు చేయాలన్నారు. వైయస్సార్ బీమా పై ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులకు అది లేని వారు తమ తమ అభిప్రాయాలను పంచుకొని మరింత మెరుగైన సేవలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అసంఘటిత కార్మికులకు ఇచ్చే ఈ శ్రమ కార్డులను మరింత మందికి అందించేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 28 శాతం మందికి మాత్రమే ఈ శ్రమ కార్డులు అందజేయడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు హెల్పర్ లకు కూడా ఈ శ్రమ కార్డులను అందజేయాలన్నారు. ఇది ఒక ఉద్యమం లాగా తీసుకొని వీలైనంత మందికి ఈ శ్రమ కార్డులను. అందజేయాలని ఆయన కోరారు. అదేవిధంగా క్లాప్ మిత్రులకు కూడా ఈ శ్రమ కార్డులను అందజేయాలన్నారు. ఈ శ్రమ కార్డుల వల్ల ఆకస్మికంగా చనిపోయినవారికి రెండు లక్షల రూపాయలు, కొంతమేర నష్టపోయిన వారికి లక్ష రూపాయలు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యువజన కార్యక్రమంపై కూడా దృష్టిసారించి రిజిస్ట్రేషన్లు చేపట్టేలా గా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయ సిబ్బంది విధిగా డ్రెస్ కోడ్ పాటించాలని ఆయన తెలిపారు. నాడు నేడు కార్యక్రమం కింద అభివృద్ధి చెందిన పాఠశాలలకు నైట్ వాచ్ మెన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని దిగ్విజయం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా రెండు డస్ట్ బిన్ లను ఉపయోగించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. శిక్షణకు హాజరైన వారి నుండి శిక్షణ తరగతులు ద్వారా వారు గ్రహించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ హరి సూచనలను అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ కార్యాలయాన్ని పరిశీలించి శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు తీసుకుంటున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంచి శిక్షణలను ఏర్పాటు చేసిన అధికారులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ఇన్చార్జి పిడి ప్రేమ్ రాజ్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదినారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కుమారి, ఏరియా కోఆర్డినేటర్ లు నాయక్, లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు

## కోనసీమ జిల్లాకు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జిల్లాగా పేరు మార్చడం హర్షం: గోగులమూడి రాజు

పెనమలూరు ప్రజాపాలన ప్రతినిధి: బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయమని పివి రావు మాల మహానాడు కృష్ణా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు అన్నారు. బుధవారం నాడు ఆయన స్థానిక కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కోనసీమ జిల్లా పేరు మార్చాలని ప్రభుత్వం నిర్ణయం మరియు పేరు మార్పుపై ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.


## 18 నుండి 22 వరకు బండ్లమ్మ తల్లి కొలుపుల మహోత్సవం

పిట్టలవానిపాలెం ( ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం గ్రామ దేవత బండ్లమ్మ తల్లి కొలుపుల మహోత్సవం ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపబడుతాయని గ్రామ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున భక్తులందరూ అమ్మవారి కొలుపులు మహోత్సవంలో తప్పక పాల్గొని అమ్మవారి కృపకు, అనుగ్రహ పాత్రులు కాగలరని వారు కోరారు.

## ముప్పిరి రాజశేఖర్ మనమడు జన్మదిన వేడుకలు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల పట్టణంలో నీ కాపు కళ్యాణ మండపంలో జరిగిన వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముప్పిరి రాజశేఖర్ గారి మనమడు జన్మ దిన వేడుకలలో పాల్గొని చిరంజీవి ని ఆశీర్వదిస్తూన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియజకవర్గ నాయకులు గంటా అంజి బాబు, బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. వైసీపీ సీనియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్, వైసీపీ యాజలి ఇంఛార్జి పేరాల సురేష్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు దేవ్ రాజ్, మాజీ సైనిక ఉద్యోగులు తోట దుర్గారావు, సుంకర శేషగిరరావు, మాల్టక్ అధినేత మధు కిరణ్ , సురగని దుర్గ ప్రసాద్ మరియు కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**చిలకలూరిపేట బొప్పూడి గ్రామములో జరుగుతున్న ఉపాది హామీ పనులను మరియు కూలీల హాజరు పరిశీలించి తగు సూచనలు జారీచేసిన వి.హేమలతా దేవి**

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం



నరసాపురం, మే18 (ప్రజాపాలన ప్రతినిధి) : సమిష్టి కృషితో పనిచేసి రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించే దిశగా పనిచేస్తామని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు నరసాపురం పార్లమెంటరీ మహిళ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంటరీ నియోజకవర్గ మహిళ అధ్యక్ష, కార్యదర్శులు, తెదేపా మహిళా నేతల సమక్షంలో డాక్టర్ రాజ్యలక్ష్మిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో రానున్న ఎన్నికలలో విజయఢంకా మ్రోగిస్తామని, జిల్లా నలుమూలల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బూత్ లెవెల్ నుండి కార్యవర్గ కమిటీలను పటిష్టం చేయాలని ఆమె సూచించారు. అనంతరం భవిష్యత్ కార్యచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు రాయి రాధ, ప్రధాన కార్యదర్శి తణుకు రేవతి, అధికార ప్రతినిధులు బొర్రా సుజాత, నరహరశెట్టి రూపవాణి, కార్యదర్శి నేతల బేబీ, కార్యనిర్వాహకార్యదర్శి అలివేలు మంగతాయారు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూతుకళ, నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెమ్మాడి శశి శ్రీదేవి, బస్వాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వెంకాయమ్మ కు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలి

**టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మానుకొండ శివప్రసాద్**



నరసరావుపేట. మే 18.(ప్రజాపాలన ప్రతినిధి) :వెంకాయమ్మ ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని తెలుగు దేశం ప్రభుత్వం వెంకాయమ్మ అండగా ఉంటుందని తెలుగు దేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మానుకొండ శివప్రసాద్ అన్నారు .బివైసీపీ ప్రభుత్వం పై తన అసంతృప్తి తెలిపిన దళిత మహిళ మాల వెంకాయమ్మ కు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలి ముఖ్యమంత్రి మహిళలకు రక్షణ కల్పించాలి. ఈ సందర్భంగా బుధవారం శివప్రసాద్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజాస్వామ్యబద్ధంగా తమ అసమ్మతి తెలుపుతున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రసాదించిన ప్రాథమిక హక్కులను తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని అన్నారు.బిప్రభుత్వంపై తన అసంతృప్తి తెలిపిన ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన వెంకాయమ్మ పై జరిగిన దాడికి దీనికి నిదర్శనంబివైసీపీ ప్రభుత్వం పై తన సమ్మతిని తెలిపినందుకు స్థానిక వైసీపీ గుండాలు ఆమెపై భౌతిక దాడి చేసి ఇంట్లో ఉన్న సామాన్య ధ్వంసం చేశారు అలాగే ఆమె కుమారుడు పై దాడిచేసి అతని యొక్క సెల్ ఫోను పగల గొట్టారని,బిఆమె పై దాడి చేయడమే కాకుండా సోషల్ మీడియా వేదికగా చేసుకొని ఆమె పై దుష్ప్రచారం చేస్తున్నారుబిబిఎన్ని సంఘటనలు జరిగినా హోమ్ మినిస్టర్ తేనేటి వనిత మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ స్పందించక పోవడం వల్ల రాష్ట్రంలో అనేక మహిళలపై దాడులు జరుగుతున్న పట్టించుకోకుండా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గారి పై అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు కావున వారు అర్హులు కారు వారు రాజీనామా చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ రావు,పార్లమెంట్ పార్టీ పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్టకిరణ్,పెరికల రాయప్ప,మాతంగి బంగారం,చితిరాల బాలు,గర్నెపూడి సుబ్బారావు,మల్లవరపు కాకాని, కోటేశ్వరావు,దావల నాగేశ్వరరావు,దొండపాటి అగస్టీన్,జంగాల వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,మద్దూ తిరుపతయ్య,కోట్టా సునీల్,మచ్చు వీరయ్య,పేరుపోగు మహేష్ పాల్గొన్నారు.

## ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్న ఎమ్.వి ఆర్. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసు కోవాలని విద్యార్థులు డిమాండ్




కంచికచర్ల మే18ప్రజా పాలన ప్రతినిధి: మండలపరి ధిలో పరిటాల పరిధిలో ఉన్నా ముత్తవరపు వెంకటే శ్వరరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ క ళాశాల గేటు దగ్గర విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ ధర్నా ని ర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమేశ్వరరా వు, సి.హెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎం.వి .ఆర్ కళాశాల యాజమాన్యం సెమిస్టర్ పరీక్ష ఫీజు క ట్టించుకోకుండా ఇబ్బందులు కళాశాల యాజమా న్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు కడితేనే సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టించుకుంటామని లేకపోతే కట్టడం కుదరదని అనే క ఇబ్బందులు పెట్టడంజరుగుతుందిని అన్నారు.మూ డు రోజుల నుండి విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టడానికి వెళ్ళినప్పుడు రకరకాలుగా ఇబ్బందులకు గురి చేయ డం జరిగిందని వారు తెలిపారు. మరియు యునివ ర్సిటీ ప్రకారం కట్టవలసిన పరీక్ష ఫీజు కళాశాల యా జమాన్యం విద్యార్థులు దగ్గర్నుంచి అదనంగా ఫిజులు వసూలు చేయడం జరుగుతుందని అన్నారు.ఎం.వి. ఆర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులు సమస్య లును తక్షణమే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. మరియు విద్యార్థులకు ఎటువంటి నిబంధనలు లే కుండా సెమిస్టర్ పరీక్ష ఫీజు పట్టించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నంది గామ డివిజన్ కార్యదర్శి జి.గోపినాయక్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.మే 18.(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తాగునీరు చాలా ప్రధానమని, అధికారులు తాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు టీడీపీ నాయకులతో కలిసి శాంతి నగర్ వద్ద ఉన్న మంచినీటి రిజర్వాయర్ ను పరిశీలించారు.రిజర్వాయర్ పరిస్థితిని చూసి డా.చదలవాడ అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు.ప్లాస్టిక్ పదార్థాలు,పిచ్చి మొక్కలతో చెరువుగట్టు పేరుకుపోయిందని శుభ్రపరచలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని ఇది చాలా బాధాకరంని డా.చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేట మంచి నీటికి మంచి పేరు ఉందని గుర్తు చేశారు.ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని డా.చదలవాడ అధికారులను హెచ్చరించారు.ఆయన వెంట టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,ఇమ్మడిశెట్టి కాశయ్య,గాలిబ్ తదితరులు ఉన్నారు.

## కోనసీమ జిల్లాని అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేయడాన్ని హర్షం వ్యక్తం చేసిన విశ్రాంత ఉద్యోగులు

నందిగామ మే 18 ప్రజా పాలన ప్రతినిధి: కోనసీమ జిల్లాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా నామకర ణం చేయడాన్ని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయ కులు శేఖర్ బాబు పిల్లి జయరాజు డివైస్ దాసు దేవ దత్తం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అగ్నిప్రమాద బాధితులకు అన్నా మినిస్ట్రీస్ చేయూత



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి.. :పి.గన్నవరం మండలం గంటి పెదపూడి గ్రామంలోని అరిగెల వారి పేట వద్ద బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిళ్లు దగ్ధమయ్యి, ఆరు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. ఈ మేరకు వారికి అన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సమకూర్చిన బియ్యం ప్యాకెట్లు, దుప్పట్లను గ్రామ సర్పంచ్ దంగేటి సత్యనారాయణ, ఎంపీటీసీ పల్లి మోషే లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నా మినిస్ట్రీస్ అడ్మినిస్ట్రేటర్ ఎన్. రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలుమే18ప్రజాపాలనప్రతినిధి:మండలంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మం జూరైన లబ్ధిదారునికి లక్ష రూపాయల చెక్కును లబ్ధి దారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్య పేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారుఈ కార్యక్రమంలో ఎంపీపీ చెంబేటీ వెంకటేశ్వర్లు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మి నేని రవిశంకర్,దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షు డు అండగల పూర్ణచంద్రరావు,సర్పంచ్ వడ్డే పరమ య్య,గిరిజన సంక్షేమ శాఖ మరియు చేయూత నెట్వ ర్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా డెల్టాలో మూడు పంటలకు సాగునీరిస్తాం... రైతాంగాన్ని సమాయత్తం చెయ్యండి

## కృష్ణా డెల్టాకు జూన్ 10 నుంచి సాగునీరు విడుదల: మంత్రి జోగి రమేష్



మచిలీపట్నం వే 18 ప్రజాపాలన ప్రతినిధి : రానున్న ఖరీఫ్‌లో కృష్ణా డెల్టాకు జూన్ 10 నుంచి సాగునీరు విడుదల చేయాలని కృష్ణాజిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నిర్ణయించింది. కృష్ణాజిల్లా నీటిపారుదల సలహా మండలి తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్‌లో జరిగింది. కృష్ణాజిల్లాలో 2022-23 సం. ఖరీఫ్, రబీ ఇరిగేషన్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖామాత్యులు శ్రీ జోగి రమేష్ మాట్లాడుతూ కృష్ణా డెల్టా పరిధిలో 2022-23 సంవత్సరం ఖరీఫ్‌లో వివిధ ప్రధాన కాలువల కింద 5.70 లక్షల ఎకరాల ఆయకట్టు నిర్దేశించగా అందులో 5.25 లక్షల ఎకరాల సాగుకు జూన్ 10 నుండి నీరు విడుదల చేస్తామన్నారు. జిల్లాలో నాలుగు ప్రధాన కాలువలద్వారా రైతులు సాగుచేస్తున్నారన్నారు. ఇందులో బందరు కాలువ, కేఇబి కాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువలు ఉన్నాయన్నారు. బందరు కాలువల క్రింద 1.39 లక్షల ఎకరాలకు, కేఇబీ కాలువ కింద లక్షా 27 ఎకరాలకు, ఏలూరు కాలువ కింద 59 వేల ఎకరాలకు, రైవస్ కాలువ కింద 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. పులిచింతల రిజర్వాయర్ లో 32.75 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 184 టీఎంసీల నీరు ఉందని, శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 35.81 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. అయితే ఇందులో పులిచింతల రిజర్వాయర్ నుండి జూన్ 10వ తేదీన నీరు విడుదల చేస్తామన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి కృష్ణా డెల్టాకు 146 టీఎంసీల నీరు అవసరమవుతుందని మంత్రి చెప్పారు. అలాగే త్రాగునీటి అవసరాల కోసం 4.18 టీఎంసీల నీరు కావాలన్నారు. మాజీమంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) మాట్లాడుతూ సాధారణంగా కృష్ణా డెల్టా రైతులు ఆగస్టు మాసంలో సాగుచేస్తారన్నారు. అయితే సాగునీటి కాల్వల కోసం నీటి విడుదల జూన్ 10వ తేదీకే విడుదల చేసి ఆ తరువాత పెంచుకుంటూ రావాలని నీటి పారుదల శాఖాధికారులను కోరారు. వచ్చే ఖరీఫ్ కాలంలో ఈ కాలువల క్రింద 5.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. జూన్ నుండి వచ్చే జనవరి వరకు రూపొందించిన సాగునీటి విడుదల షెడ్యూలు ప్రకారం సాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు . జూన్ 10 నాటికి సాగునీటి విడుదల చేయడం ద్వారా తుఫానుల భారిన పడకుండా నవంబర్ కు మొదటి పంట చేతికి వస్తుందని, మరలా మార్చినాటికి రబీ పంట చేతికి వస్తుందని తదుపరి అపరాల సాగుకు సమయం ఉంటుందన్నారు. ఈ విధంగా 3 పంటల సాగుకు ముఖ్యమంత్రి నీరివ్వాలని ఆదేశించారన్నారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ క్రింద 2021-22 సంవత్సరం రూ.78.50 కోట్లతో చేపట్టిన 414 సాగునీటి కాలువల, మురుగు కాలువల నిర్వహణ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. డెల్టాలో ప్రాజెక్ట్ కమిటీ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, సాగునీటి వినియోగదారుల సంఘం పరిధిలో 87 కోట్లతో 483 పనులు కాడా కమిటీ ఆమోదించబడిన పనులకు సంబంధించి తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, గేట్ల మరమ్మతులు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు అధికారులు నివేదించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ ఇరిగేషన్ అభివృద్ధి పనులకు కొందరు టెండర్లు వేస్తారు కాని పనులు చేయరని అలాంటి వ్యక్తులకు సహకరించవద్దని, సహకరిస్తే అధికారులే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని, రైతులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కలిగి టెండర్లు వేయడం, పనులు చేయకపోవడం, కోర్టులకు వెళ్లడం జరుగుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనీల్ కుమార్ మాట్లాడుతూ ఏనుగులకోడు డ్రైన్ ఆపరేషన్ అండ్‌మొయింట్ నెన్స్ పనులు సత్వరవే చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కృష్ణా డెల్టాకు జూన్ 10 నుండి సాగునీరు విడుదలచేస్తామన్నారు. కాలువల శివారు ప్రాంతాలకు సకాలంలో సాగునీరు చేరేలా నారుమళ్లు త్వరగా వేసుకొనేలా ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు రైతులలో అవగాహన తీసుకురావాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరునాగేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, ఇరిగేషన్ ఎఫ్ గోపాల్ తదితర ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, వే 18 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం పట్టణంలోని 14వ వార్డులో బుదవారం రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వంలో వచ్చిన ప్రగతిని ప్రతి కుటుంబానికి వెళ్లి వివరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు ఉన్నాయో ప్రజలకు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను ప్రతి కుటుంబానికి తీసుకువెళ్ళి సంక్షేమ పథకాలు ప్రజల గడపకు చేర్చామని అన్నారు. ఏ కుటుంబంలోనైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకుని ఆ సమస్యను పరిష్కరించడమే మా ఎజెండా అని ఆయన అన్నారు. వార్డులలో ఉన్న మౌలిక సదుపాయాలు అధికారుల సమక్షంలో వెనువెంటనే అమలు చేస్తున్నామని అన్నారు. ఈ మూడు సంవత్సారాలలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కరపత్రాలను ఆయన ప్రజలకు అందజేశారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతున్నామని ప్రజలు ప్రభుత్వ పథకాలు పట్ల సంతృప్తిని కనబరుస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, శానిటేషన్, విద్యుత్, నాడు నేడు పాటశాలలు తదితర అంశాలపైన పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందని అన్నారు. నరసాపురం పట్టణంలో త్రాగునీటి నిమిత్తం సుమారు 62 కోట్ల రూపాయలతో త్రాగు నీటి ప్రాజెక్ట్ ను మంజూరు చేయడం, సుమారు 10 కోట్ల రూపాయలతో మున్సిపల్ జనరల్ నిధుల నుంచి డ్రైనేజ్ కోసం ఖర్చు పెట్టబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాత బజార్ లో శ్రీలక్ష్మీ కళ్యాణ మండపం దగ్గర వలవల వారి వీధిలో 18 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, సీసీ డ్రైన్ ను ఆయన ప్రారంభించారు. ప్రతివార్డులో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజ్ లను పూర్తి స్థాయిలో ఆధునీకరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి వస్తున్న విశేషమైన ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ స్థానాలలో 50 శాతం బిసి లకు రిజర్వేషన్ ఇస్తే, మరల నూతనంగా జరిగిన నాలుగు రాజ్యసభ స్థానాలలో రెండు బిసిలకు ఇచ్చి న్యాయం చేశారన్నారు. తదుపరి అంకానివారిపాలెంలో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 18 లక్షల రూపాయలతో మున్సిపల్ మోడల్ ఎలిమెంటరీ స్కూల్ అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి అదే వార్డు సచివాలయంలో వివిధశాఖల అధికారులు, సచివాలయం సిబ్బందితో ప్రభుత్వ చీఫ్ విప్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలక మండలి సభ్యులు పిడీ రాజు, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్ పర్సన్ బర్రి లీలశంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ జయరాజు, వైస్ చైర్మన్ కామన నాగిని, భూసారపు జయప్రకాష్, మోకా అశ్వని రాజు, మావూరి సత్యనారాయణ, వైకేయస్, పప్పుల రామారావు, బులిమస్థాన్, గోరు సత్తిబాబు, కావలి నాని, జి.యస్.యన్ రాజు, మెర్లిన్, మల్లాడి బుజ్జి, భాశాఖాన్, అద్దంకి ఏవిఆర్, కొప్పాడి గంగరాజు, పెమ్మాడి రాజు, పెదసింగు సుబ్బారావు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ కాబోయే ముఖ్యమంత్రి జగన్, కాబోయే ఎమ్మెల్యే అశోక్‌బాబే: డాక్టర్ అమృత పాణి యువసేన సభ్యులు



చీరాల, మే 18, ప్రజాపాలన : రాష్ట్రంలో 175కి,175 నియోజకవర్గాలలో, అఖండ విజయం సాధించేది కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, అమృతపాణి యువసేన సభ్యులు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం డి.డాక్టర్ తాడివలస దేవరాజు, యువసేన సభ్యులు తమ ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఒంగోలు జిల్లా కొండేపి నియోజకవర్గం లో కాబోయే ఎమ్మెల్యే వరికూటి అశోక్ బాబు అని, అభినందనలు కురిపించారు. వ్యక్తిగత పనుల నేపథ్యంలో చీరాల విచ్చేసిన, వైఎస్సార్సీపీ కొండేపి నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబుకు, డాక్టర్ అమృతపాణి యువసేన సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా, చీరాలలో అమ్మ హాస్పిటల్ ఆవరణలో, కొండేపి వైయస్సార్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబుని, డాక్టర్ అమృతపాణి అభిమానులు అభినందించారు.డాక్టర్ అమృతపాణి మాట్లాడుతూ, కొండేపి నియోజకవర్గం లో నమ్ముకున్నవారికి, వైఎస్ఆర్సిపి అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని,అందరి సహాయ సహకారాలతో, 2024లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయాలని, మరి యు కొండేపి లో వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబును, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ అమృతపాణి, డాక్టర్ తాడివలస దేవరాజు, దేవరపల్లి కుమార్, గోసాల అశోక్, చిరంజీవి మాస్టర్, మార్పు దీన రాజు, చుక్క సురేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్, ఉల్లిపాయల సుబ్బయ్య, చుండూరు వాసు, డి.వి. సాయి, కొండేపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్లో ఉన్న బీ.సీలకు అన్యాయం జరిగింది: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను



చిలకలూరిపేట::18 మే (ప్రజా పాలన ప్రతినిధి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 4రాజ్యసభ సీట్లలో బీసీలకు రెండు సీట్ల కేటాయింపు హర్షించదగ్గ విషయం, కానీ ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్టీలో పనిచేసిన బీసీల అవమానం జరిగిందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేటాయించిన రెండు సీట్లు ఆంధ్రప్రదేశ్ బీసీలకు మరీ ముఖ్యంగా వైయస్సార్ పార్టీ లో అనేక బీసీ కులాలు తమ మాన, ప్రాణాలు, త్యాగం చేసి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా కూర్చోబెట్టిన ఆంధ్ర ప్రదేశ్ బీసీలకు కేటాయించాలని, అలాగే రెండు సీట్లు కూడా 2 బీసీ కులాలకు కేటాయించినట్లు అయితే బీసీ సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందని, ఈ సీట్లు కేటాయింపు లో మళ్లీ పునరాలోచన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, నాయకులు నిడమానూరు సాంబశివరావు, కాకుమాను రమేష్ అన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మ రెడ్డి వెంకటేశ్వర్లు



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము లో పాల్గొన్న. శాసనమండలి సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మ రెడ్డి వెంకటేశ్వర్లు మరియు స్థానిక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి బాపట్ల పట్టణ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల శెట్టి ప్రకాశరావు మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు .

## సంస్కృతి సంప్రదాయాలకు,కళావాణి నాటికలు నిలువెత్తు నిదర్శనం: టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మే 18, ప్రజాపాలన : నానాటికీ అంతరించిపోతున్న కళలకు ప్రాణం పోసేందుకు, అహర్నిశలు శ్రమిస్తున్న, కళావాణి సంస్థ నిర్వాహకులు అభినందనీయులని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అన్నారు. పర్చూరు మండలం నాగులపాలెం గ్రామంలో కళావాణి నాటికలు ప్రదర్శనల కార్యక్రమాన్ని,ప్రారంభించిన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రత్యేక ప్రారంభోత్సవ పూజలు చేసి ప్రారంభించారు.తొలుత ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఏలూరికి,కళావాణి నిర్వాహకులు, నేతలు ఘనస్వాగతం పలికారు.కళావాణి నాటిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ,కళలకు ప్రాణం పోయటంతో పాటు, సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా, సందేశాత్మక నాటికలను ప్రదర్శించడం అభినందనీయ మని, కళావాణి నాటిక పోటీలలో భాగంగా, భరతనాట్యబృంద ప్రదర్శన కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. నాటక పోటీలలో కళాకారులను ఎమ్మెల్యే చేతులమీదుగా మెమెంటోలు,బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో కళాభిమానులు హాజరయ్యారు.

## హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్





గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మే18:జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి, సదరు ఫిర్యాదుపై వెంటనే విచారణ జరిపించాలని హనుమాన్ జంక్షన్ ఎస్సైని ఆదేశించారు. అనంతరం రిసెప్షన్ రిజిస్టర్ ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులకు రసీదులు జారీ చేస్తున్నారా లేదా అని ధ్రువీకరించి సంతృప్తికరం వ్యక్తపరిచారు. రిసెప్షన్ వ్యవస్థ యొక్క పనితీరు గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ డ్యూటీ నిర్వహిస్తున్న వారు అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటూ సమస్యతో వచ్చిన బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి యొక్క సమస్యలను తీర్చడంలో కృషిచేయాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించి అన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను సమీక్షించారు. అదేవిధంగా బాధితులతో పోలీసులు యొక్క ప్రవర్తన, వ్యవహారశైలిని స్వయంగా విచారించారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడుతూ అవినీతి రహిత పరిపాలన మా ముఖ్య ఉద్దేశమని, ఎవరైనా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ట్లయితే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర పోలీసు శాఖ మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ అనేక భద్రతా చర్యలను చేయబడుతుందని, కృష్ణా జిల్లా పోలీస్ మహిళల భద్రత విషయంలో ఎల్లప్పుడు ఒక అడుగు ముందు ఉంటూ, ఏ మహిళకు ఆపద వచ్చినా వారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి వారికి అండగా ఉంటూ వారి సమస్యలు తీర్చాలని కోరారు.

## స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మే 18, ప్రజాపాలన : రాజకీయ ప్రయోజనాల కోసం, రెవిన్యూ డివిజన్ ల ప్రక్రియను, ఇష్టానుసారంగా చేయడం సరికాదని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని మూడు మండలా లను, బాపట్ల రెవిన్యూ డివిజన్ లో కలపడం అశాస్త్రీయం అన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వేలాది మంది ప్రజలను, ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. నూతన రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ సమంజసంగా లేదని,తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పరిపాలనా సౌలభ్యం పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ డివిజన్ల ప్రక్రియ గందరగోళంగా ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఏర్పాటు చేయాల్సిన రెవిన్యూ డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడేలా, సుదూర ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పరిపాల న వికేంద్రీకరణ పేరుతో,కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేశార న్నారు. అయితే ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు ఆ ప్రాంత పరిధి దాటి, ఎక్కడో సుదూర ప్రాంతాల్లో కలపడం తగదన్నారు.పర్చూరు నియోజక వర్గంలోని పర్చూరు, మార్టూరు, యద్దనపూడి మండలాల ను, బాపట్ల రెవిన్యూ డివిజన్‌లో కల పడం అశాస్త్రీయ మన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పునరాలోచించాలన్నా రు .రెవెన్యూ డివిజన్ పరిధి దాటి, వేరే రెవెన్యూ డివిజన్లో, ఈ మూడు మండలాలు కలపడం సరికాద న్నారు. ఒకే నియోజకవర్గంలోని మార్టూరు, యద్దనపూడి, పర్చూరు మండలాలు బాపట్ల రెవిన్యూ డివిజన్ లో, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగం జాం మండలాలు చీరాల డివిజన్ లో,ఎలా సాధ్యమన్నారు. గతంలో ప్రతిపాదించిన మార్టూరు మండల కేంద్రాన్ని ,రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరి పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రభు త్వం పునరాలోచించి అన్ని వసతు లు, భౌగోళిక పరిస్థితులు, అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండే,మార్టూ రు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలన్నారు.

# పాటంశెట్టి సూర్య చంద్ర హద్దు మీరి మాట్లాడకు !



గోకవరం ప్రజా పాలన విలేఖరి మే 18 :రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుల హెచ్చరిక! జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్య చంద్ర తెలుగుదేశం పార్టీ వారు జనసేన కార్యకర్తలను విష ప్రచారం చేసి వారిని టిడిపి పార్టీలోకి లాక్కున్నారని గ్రామాలలో లో టీడీపీకి ఐదు నుండి పది మంది కార్యకర్తలు మాత్రమే ఉన్నారని జనసేన కు వంద మంది కార్యకర్తలు ఉన్నారు అని అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ దొంగల పార్టీ అని తీవ్ర పదజాలంతో విమర్శించి మంచి కామెడీ చేశాడు. సూరి చంద్ర గారు టిడిపికి ఎవరి మోచేతి నీళ్లు త్రాగవలసిన పనిలేదు . టీడీపీకి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారు . జనసేన మరే ఇతర పార్టీ వారిని కానీ మాకు మద్దతు ఇవ్వమని అడగవలసిన పనిలేదు. తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై ఎవరైనా వారికి వారిగా పార్టీలోకి వస్తానంటే వేము జాయిన్ చేసుకుంటాము. మీ జనసేన వారు స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కండువా కప్పుకుంటే అది మీ చేతగాని తనం మాత్రమే ! మీ మీద మీ పార్టీ మీద వారికి నమ్మకం లేదు గనుక వలసలు జరుగుతున్నాయి. మాకు విష ప్రచారం చేయవలసిన పనిలేదు . మీకు గాని మీ పార్టీకి గాని ఆ స్థాయి లేదు. తెలుగుదేశం పార్టీ దొంగల పార్టీ అని విమర్శలు గుప్పించారు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్న వారిలో జనసేన వారే అత్యధికులు . ఇది మీరు గమనించాలి. జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా ఉంటూ చిన్నచిన్న కార్యకర్తల వలసలను ఆపలేని మీరు నియోజకవర్గ ఇన్చార్జి కి అనర్హులు. నియోజకవర్గంలో లో మీరు ఇంటింటికీ ప్రచారం చేస్తూ తిరుగుతున్న రోడ్లు అవన్నీ నీ తెలుగుదేశం పార్టీ వారు వేసినటువంటి రోడ్డు లే. రాష్ట్ర అభివృద్ధి కొరకు టిడిపి కార్యకర్తలు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి సిసి రోడ్లు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బిల్లులు రాక ఆర్థికంగా దెబ్బతిన్నారు వాళ్ళు వేసిన రోడ్ల వెంట నడుస్తూ తెలుగుదేశం పార్టీ దొంగల పార్టీ అంటే తెలుగుదేశం కార్యకర్తలు ఊరుకోరని వారి చేతిలో ఫలసాయం చిత్తగించకతప్పదు .2024లో ఎమ్మెల్యే ఎన్నికల్లో పాపం మీరు జనసేన తరపున టిక్కెట్ వస్తుందని చాలా ఆశగా ఉన్నారు అది జరగని పని జనసేన తరపున ఎమ్మెల్యే అభ్యర్థి వేరే ఉన్నారు. మీరు అత్యాశకు పోయి భంగపడ్డ వద్దులిపొత్తుల విషయంలో అధిష్టానం చూసుకుంటాది ఇంతవరకు మీ జనసేన పార్టీ పెద్దల తెలుగుదేశం పార్టీని ఇంత ఘాటుగా విమర్శించలేదు మరి మీరు తెలుగుదేశం పార్టీ దొంగల పార్టీ అని మా పార్టీని విమర్శించి అనేక విధాలుగా అవమానపరిచిన మీరు మాట్లాడే తీరు చూస్తూ ఉంటే మిమ్మల్ని వైసిపి వారు మాట్లాడించారు అని, వైసీపీకి మీరు కోవర్టుగా పనిచేస్తున్నట్లు అనుమానంగా ఉంది. సేవా కార్యక్రమాల పేరుతో ఎన్ ఆర్ ఐ లను ఏ విధంగా దోచుకుంటున్నారు. అందరికీ తెలుసునని మరొకసారి తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే దానికి తగు గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నాం... మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల రాము. అడపా భరత్ బాబు. కన్నబాబు, గునిపే భరత్.ఈది అశోక్. బత్తుల సత్తిబాబు, పైలా శ్రీనివాస్, గుండా శివప్రసాద్, బాదంపూడి ప్రకాష్ , ఈది రత్న జ్యోతి, బొట్ట రామకృష్ణ, పిట్ట అరుణ్, లంక పెద్ద వెంకన్న, కొల్లం సంపత్, పెనుమచ్చ అజ్జయ్య, కొంగర పు రాజు, వరసాల గుబ్బ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మన్ననలు పొందేలా వైద్యం చేయాలి



మచిలీపట్నం మే 18 ప్రజాపాలన : ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసమని పేద ప్రజలే ఎక్కువగా వస్తున్నందున వారి మన్ననలు పొందేలా సేవలు అందించాలని కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి అన్నారు. మచిలీపట్నం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో బుధవారం కార్యాలయంలోని తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ వైద్యులు, సూపర్వైజర్ సిబ్బంది, సచివాలయం పరిధిలో పనిచేసే ఏఎన్ఎంలు అంతా సమన్వయంతో పని చేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి అన్నారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలు సాధనకు అంకితభావంతో పని చేయాలన్నారు. తల్లి బిడ్డల సంరక్షణ, వ్యాక్సినేషన్, ఫీవర్ సర్వే వంటి వాటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు తప్పనిసరిగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య శాఖ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే సకాలంలో తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇక నుంచి తరచూ సందర్శిస్తానని, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. పని చేసేవారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. అదే క్రమంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని వైద్యులు,సిబ్బంది చిత్తశుద్ధితో పని చేసినప్పుడే వాటి ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శర్మిష్ట, డీపీఎంవో డాక్టర్ సుదర్శన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు - చల్లపల్లి రోడ్ త్వరలో నేషనల్ హై వే గా మార్పు: ఎం పి బాలశౌరి




మచిలీపట్నం మే 18 ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని 872 కిలో మీటర్ల పొడవు గల 11 స్టేట్ హై వే లను నేషనల్ హై వే లుగా మార్చినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుతూ, మచిలీపట్టణం పార్లమెంట్ పరిధి లోని కొన్ని అత్వసరమైన స్టేట్ హై వే లను నేషనల్ హై వే ల పరిధి లోకి తీసుకొని వచ్చి , వాటిని అభివృద్ధి పరచవలసినదిగా కోరడం జరిగింది. అందులో భాగంగా పామర్రు నుండి చల్లపల్లి వరకు గల 28 కి.మీ. (ఎస్. హెచ్ 27) రోడ్డు డబుల్ లేన్ రోడ్ గా ఉండి, పామర్రు, మొవ్వ , చల్లపల్లి మండలాల గుండా వెళుతోంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కూచిపూడిగ్రామం , ఘంటసాల మరియు ప్రసిద్ధి చెందినా శ్రీకాకుళం, మోపిదేవి ఆలయాలు కుడా ఈ రోడ్ పరిధిలోనే ఉన్నాయి. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరి అధికంగా పండించే ప్రాంతాలలో ఇది కూడా ఒకటి. అలాగే నిడుమోలు నుండి కౌతవరం మీదుగా ముదినేపల్లి వరకు గల 28 కి.మీ. దూరం గల రోడ్ పామర్రు, గుడ్ల వల్లేరు, ముదినేపల్లి మండలాల లోని నిడుమోలు, డోకిపర్రు, కౌతవరం, గుడ్లవల్లేరు మరియు ముదినేపల్లి ల గుండా వెళుతుంది. ముదినేపల్లి నుండి పశ్చిమ మరియు తూర్పు గోదావరి జిల్లాలకు వెళ్ళాలంటే ఈ రోడ్ ను ఉపయోగించాలి. ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్ అవసరాల మేరకు స్టేట్ హై వే నుండి నేషనల్ హై వే మార్చాలని కోరడం జరిగింది.అదేవిధంగా గుడివాడ నుండి కంకిపాడు వరకు గల 27 కి.మీ. దూరం గల రోడ్ పెనమలూరు, పామర్రు, గన్నవరం మరియు గుడివాడ నియోజక వర్గాల గుండా వెళుతుంది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు వెళ్ళడానికి, అదేవిధంగా భీమవరం, తణుకు, పాలకొల్లు ప్రాంతాల ప్రజలు గన్నవరం ఎయిర్ పోర్ట్ వెళ్ళడానికి ఈ రోడ్ బాగా ఉపయోగ పడుతుంది. అలాగే చుట్టూ పక్కల గల వారు కృష్ణా జిల్లా కేంద్ర మయిన మచిలీపట్టణం వెళ్ళడానికి కూడా ఈ రోడ్ అందుబాటులో ఉంటుంది. గుడివాడ పట్టణం 3 నేషనల్ హై వే లు ఎన్ హెచ్-165 (కత్తిపూడి పామర్రు ), ఎన్ హెచ్ 214 హెచ్ ( పెడన-నూజివీడు విస్సన్న పేట రోడ్), ఎన్ హెచ్ 65 (విజయవాడ మచిలీపట్టణం రోడ్ ) కలిసే జంక్షన్ గా ఉన్నది. ఇప్పుడు పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా గుడివాడ కంకిపాడు స్టేట్ హై వే ను నేషనల్ హై వే గా మార్చి అభివృద్ధి పరచ వలసిన అవసరం ఉన్నది..పైన పేర్కొన్న మూడు రోడ్ల విషయం లో గౌరవ కేంద్ర మంత్రి గారు స్పందించి, త్వరలోనే పైన సూచించిన మూడు రోడ్లను స్టేట్ హై వే నుండి నేషనల్ హై వే గా మార్చడానికి తగిన ప్రతిపాదనలు తయారుచేయమని సంబందిత అధికారులను కోరడం జరిగిందని, వారి నుండి ప్రతిపాదనలు అందగానే, తగిన ప్రాధాన్యత నిచ్చి సదరు రోడ్లను నేషనల్ హై వే గా మార్చే విషయంలో నిర్ణయం తీసుకొని అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలియచేసారు.

## జగన్ మాయలు, మోసాలను ఏపీ ప్రజలు గుర్తించాలి: జస్టిస్ శ్రావణకుమార్

విజయవాడ: సీఎం జగన్ చేస్తున్న మాయలు, మోసాలను ఏపీ ప్రజలు గుర్తించాలని జైభీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జస్టిస్ శ్రావణ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జగన్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడేవారిని గుర్తించడంలో విఫలమయ్యారని తప్పుబట్టారు. కేవలం రాజకీయ అజెండాతోనే వైసీపీ రాజ్యసభ సభ్యుల ఎంపిక జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేస్తే మన రాష్ట్ర సమస్యలను ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నించారు. రాజ్యసభకు ఖాళీ అయిన స్థానాలలో పక్కన ఉన్న రాష్ట్రానికి చెందిన వారిని ఎంపిక చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలపై నోరు పారేసుకున్న తెలంగాణాకు చెందిన వ్యక్తిని ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జగన్ తనను గెలిపించిన రాష్ట్ర ప్రజల మనోభావాలకు గౌరవం ఇవ్వడం లేదని జడ శ్రావణ్‌కుమార్ తప్పు బట్టారు.

## మా జీతాలు మాకు ఇప్పించండి మహాప్రభో



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడలోని ప్రభుత్వాసుపత్రి లో పని చేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ కి గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని విజయవాడ నగర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు టి తాతయ్య తో కార్మికులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేసేటువంటి పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ కు గత మూడు నెలలుగా జీతభత్యాలు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను వెంటనే కార్మికులకు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డ్స్ కానీ పారిశుధ్య కార్మికులు గాని విధుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా పని చేస్తున్నప్పటికీ మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని వ్యక్తం చేశారు. ఏజిల్ సంస్థ తరఫున పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమస్యను మీడియా ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు వాపోయారు. కనీసం ప్రయాణం చేయటానికి చార్జి డబ్బుల్లేక కొంతమంది విధులకు గైర్హాజరు అవుతున్నారని కార్మికులు తెలిపారు. గైర్హాజరు కావడంతో విధుల్లో ఉన్న మిగతా వారికి పని భారం ఎక్కువవుతుందని వారు వెల్లడించారు. సంబంధిత అధికారులు స్పందించి జీతాల విషయంలో కార్మికుల వసతుల విషయంలో సమస్యలను త్వరిత గతిన పరిష్కార మార్గం చూపాలని కార్మికులు కోరుకొంటున్నారు.

## మహానాడు ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మే 18, ప్రజాపాలన : ఒంగోలులో తెలుగుదేశం పార్టీ ఈనెల 26, 27, 28 తేదీలలో మహానాడు కార్యక్రమాన్ని, మహాద్భుతంగా నిర్వహించేందుకు,చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.మహానాడు ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. మహానాడు బహిరంగ సభ ఏర్పాట్లను మాజీమంత్రి ఆలపాటి రాజా,ఎమ్మెల్యే రామరాజు,యువనేత దామచర్ల సత్య, తదితర టీడీపీ నేతలతో కలిసి, ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు.

## దిశ యాప్ మహిళలకు రక్షణ: ఎస్.ఐ. అంబేద్కర్



కావలి మే 18 ప్రజాపాలన ప్రతినిధి : మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి దిశ యాప్ ను ప్రవేశపెట్టారని కావలి 1వ పట్టణ యస్ ఐ అంబేద్కర్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ లో దిశ యాప్ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఉన్న మహిళా ప్రయాణికుల ఫోన్ లలో దిశ యాప్ డౌన్లోడ్ చేసి పనితీరు వివరించారు.ఈ కార్యక్రమంలో యస్ ఐ అంబేద్కర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులలో మహిళలకు దిశ యాప్ రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని ఆర్టీసి డిపో మేనేజర్ ప్రారంభించారు , ఒకటవ పట్టణ మహిళా కానిస్టేబుల్ లో పాల్గొన్నారు.

## దళిత మహిళ వెంకయ్యమ్మ పై వైసిపి గుండాలు దాడి హేయమైన చర్య



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 18 : దళిత మహిళపై వైసీపీ వైసిపి గుండాలు దాడి చేయటంపై తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈది అశోక్ అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా తాటికొండ మండలం కంతేరు గ్రామం లో వెంకాయమ్మ అనే దళిత మహిళ స్థలం ఆక్రమణ కు గురి అయినందుకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని దీనిపై గుంటూరు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం లో ఫిర్యాదు చేసి మీడియాతో మాట్లాడుతూ... జగన్ పాలన ఏడ్చినట్లు ఉందని, తన ఆక్రోశాన్ని వెళ్లగక్కింది. మళ్లీ 'చంద్రబాబే సీఎంగా గెలుస్తాడని కావాలంటే నాకున్న ఎకరంనర పొలం పందెం పెడతానని 'ఈ ప్రభుత్వం నాకు పింఛన్ కూడా కట్ చేసిందని' కరెంటు బిల్లు 18000 చూపి పథకాలను రద్దు చేసిందని తన బాధ వెల్ల గక్కి నందుకు .. అదేరోజు సదరు మహిళ ఇంటికి వైసిపి కార్యకర్తలు వెళ్లి ఇంట్లో వస్తువులు పగలగొట్టి ,ఆమెపై దాడి చేసి ,గాయపరిచారు. దుర్భాషలాడుతూ కాళ్లతో తన్ని ,ఆమె గొంతును ఆమె పైట కొంగు చీరతో నులిమి చంపే ప్రయత్నం చేసినారు. ఆమె జాకెట్ సైతం చించారు . ఆమె డయాలసిస్ రోగం తో బాధ పడుతుంది . సదరు విషయమై ఏపీ మహిళా కమిషన్ వాసిరెడ్డి పద్మ ఇంతవరకు స్పందించలేదని. ఆమె ఎక్కడుందని తెలుగుదేశం పార్టీ విమర్శించింది. వైసిపి ప్రభుత్వం దళితులకు పెద్ద పేట వేసిందని గొప్పలు చెప్పుకుంటూ... మరోప్రక్క దళితులపై దాడులు చేస్తోంది .వెంటనే నిందితులపై తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ,ఆమెకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని ,లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ,రాష్ట్ర దళితులు తీవ్ర నిరసనలు తెలియజేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులుఈది అశోక్, మాజీ ఎంపీపీ ఈది రత్నజ్యోతి,గోకవరం మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ బొట్టా రామకృష్ణ,గోకవరం మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు పిట్టా అరుణ్,ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుకొల్లం సంపత్,మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు వరసాల గుబ్బరాజు,కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ది0డి రాజు, లంక పెద్ద వెంకన్న,పెనుమత్స అచ్చయ్య పాల్గొన్నారు.

## ఈ నెల 22 లోపల మూల్యాంకనం పూర్తి చేయాలి...



మచిలీపట్నం మే 18 ప్రజాపాలన : మచిలీపట్నం పరాసుపేట సెంటర్ లో ఉన్న సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్స్ లో జరుగుతున్న పదవతరగతి పరీక్ష మూల్యాంకనం బుధవారం ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి. దేవానంద రెడ్డి , క్యాంప్ ఆఫీసర్ తాహెర సుల్తానా తో కలిసి సందర్శించి మే 22 లోపు పేపర్ మూల్యాంకనం పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు పని చేస్తే. జూన్ రెండవ వారం లో పదవ తరగతి ఫలితాలు విడుదల చేస్తామని దేవానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్ తాహెర సుల్తానా, మచిలీపట్నం ఎం ఈ ఓ దుర్గాప్రసాద్, లలిత మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# యూఎస్ లో కంటిన్యూ అవుతున్న "సర్కారు వారి పాట" హవా.!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ ఎంటర్టైనర్ "సర్కారు వారి పాట". భారీ అంచనాల నడుమ వచ్చి ఈ చిత్రం భారీ రెస్పాన్స్ తో రికార్డు స్థాయి వసూళ్ళని కొల్లగొడుతుంది.అయితే ఇదిలా ఉండగా ఈ చిత్రం రిలీజ్ అయ్యాక తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యూఎస్ మార్కెట్ లో కూడా అదిరే వసూళ్లను ఈ చిత్రం రాబడుతూ సూపర్ స్ట్రాంగ్ గా నిలిచింది. మరి లేటెస్ట్ గా అయితే ఈ చిత్రం యూఎస్ బాక్సాఫీస్ దగ్గర 2.1 మిలియన్ డాలర్స్ మార్క్ దగ్గరకి చేరుకొని హవా కొనసాగిస్తోంది.ఇక ఫైనల్ రన్ లో ఎక్కడ ఆగుతుందో చూడాలి. మరి ఈ చిత్రానికి థమన్ సంగీతం అందివ్వగా మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.




# రాజశేఖర్ గారి వల్లనే మా ఊళ్లో ఫేమస్ అయ్యాను: సుకుమార్

రాజశేఖర్ హీరోగా చేసిన 'శేఖర్' సినిమా ఈ నెల 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తోంది. జీవిత దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నిన్న రాత్రి ప్రీ రిలీజ్ ఈవెంట్ ను జరుపుకుంది. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా వచ్చిన సుకుమార్ మాట్లాడుతూ .. "రాజశేఖర్ గారికి సంబంధించిన ఒక విషయం చెబుతాను.ఆహుతి .. ఆగ్రహం .. అంకుశం .. తలంబ్రాలు వంటి సూపర్ హిట్లతో ఆయన పీక్ లో ఉన్నప్పుడు నేను ఆయనకి వీరాభిమానిని అయిపోయాను. నా ఫ్రెండ్ కృష్ణ ఇప్పుడు ఆర్టిస్ట్ గా సినిమాల్లో చేస్తున్నాడు. అప్పట్లో మా ఊళ్లో ఆయన హీరోలందరినీ ఇమిటేట్ చేసేవాడు.అందరూ ఆయనను మెచ్చుకోవడం చూసి నేను జెలసీ ఫీలయ్యేవాడిని. మొట్టమొదటిసారిగా నేను మా ఊళ్లో రాజశేఖర్ గారిని ఇమిటేట్ చేసి .. ఫేమస్ అయ్యాను. ఇక అందరూ నా చుట్టూ చేరి .. రాజశేఖర్ గారిని ఇమిటేట్ చేయమని అడుగుతూ ఉండేవారు.అలా సినిమాలకి సంబంధించి నేను కూడా ఏదైనా చేయగలను అనే ఒక నమ్మకం నాపై నాకు కలగడానికి కారణం రాజశేఖర్ గారే. ఇది అతిశయోక్తి కానే కాదు. ఇలాంటి ఒక సందర్భం రాలేదు కనుక చెప్పలేకపోయాను. నా సినిమాకి సంబంధించిన లైఫ్ ను ఇంత అద్భుతంగా మార్చిన ఆయనకి థ్యాంక్స్ చెబుతున్నానునేను ఒక విషయం గమనించాను .. మనందరం సినిమా ఫీల్డ్ అనగానే మన పిల్లలను దూరం పెడుతుంటాము. ఇదే ప్రొఫెషన్ లో ఉంటూ .. ఇక్కడే డబ్బులు సంపాదిస్తూ .. ఇక్కడే అన్నీ అనుభవిస్తూ .. మన ఫ్యామిలీని మాత్రం దూరం పెడుతుంటాము. కానీ ఆయన తన ఇద్దరు ఆడపిల్లలను ముందుకు తీసుకుని వచ్చి సినిమాల్లో నిలబెట్టారు చూశారా? అందుకు నేను ఆయనకి హ్యాట్సాఫ్ చెబుతున్నాను. ఈ సినిమా ఫీల్డ్ చాలా పవిత్రమైనదని ఆయన చెప్పకనే చెప్పారు .. తాను ఉన్న సినిమా ఫీల్డ్ ను గౌరవించారు.ఒక డైరెక్టర్ కి ఎంత బాధ ఉంటుందో .. బాధ్యత ఉ ంటుందో నాకు తెలుసు. అలాంటి బాధ్యతను నిర్వర్తిస్తూ జీవితగారు పడుతున్న టెన్షన్ ను నేను గమనిస్తూనే ఉన్నాను. ఇంతగా తాపత్రయ పడుతూ .. ఇంతటి భారాన్ని మోస్తున్న ఆమెకి దణ్ణాలు. ఈ సినిమా ఆమె కోసం సక్సెస్ కావాలని .. బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. అనూప్ ఎన్ని హిట్స్ ఇచ్చినా ఇలా వినయంతోనే కనిపిస్తుంటాడు. తను మరిన్ని మంచి హిట్స్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.





# యంగ్ హీరోయిన్ ని క్వీన్ బలి పెడుతోందా?



క్వీన్ కంగన రనౌత్ నటించిన యాక్షన్ ప్యాక్డ్ మూవీ ధాకడ్ ఈనెల 20న విడుదలవుతున్న సంగతి తెలిసిందే. తన సినిమాని ప్రమోట్ చేసుకునేందుకు ఇప్పటికే బాలీవుడ్ మాఫియాని నటవారసుల్ని మీడియా వేదికలపై అదే పనిగా కెలుకుతోంది కంగన. ఇంతకుముందు కపిల్ శర్మ షోలో బాలీవుడ్ బింబోస్ అంటూ లైగర్ బ్యూటీ అనన్యా పాండే పై వ్యంగ్యంగా స్పందించింది.అనన్య తరహాలోనే తన నాలుకతో ముక్కును తాకే విద్యను లైవ్ లో ప్రదర్శించింది. ఇలా చేసిన హీరోయిన్ బింబో అంటూ సెటైర్ వేసింది. ఇది ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమారంగా మారింది.కంగన తన సినిమాని ప్రమోట్ చేసుకునేందుకు ఎంతకైనా తెగిస్తుందని ఇలా ఒక యువనటి జీవితంతో ఆడుకుంటోందని కూడా ఆవేదన వ్యక్తమవుతోంది. కొందరు క్వీన్ కి మద్దతునిస్తే మరికొందరు అనన్య పాండేకు మద్ధతుగా నిలుస్తున్నారు.ధాకడ్ ఓన్లీ ఫర్ అడల్ట్ఈరోజు కంగన ధాకడ్ సెన్సార్ స్క్రీనింగ్ జరిగింది. సినిమాకు 'ఎ' సర్టిఫికెట్ లభించింది. సినిమా నిడివి 2 గంటల 10 నిమిషాలు కానీ పెద్దార్ రోడ్ లోనికార్యాలయానికి సమర్పించిన తుది డ్రాఫ్ట్ నుండి ఏదీ తొలగించలేదని సమాచారం.ఈ కంగనా రనౌత్-అర్జున్ రాంపాల్ చిత్రంలో యాక్షన్ పుష్కలంగా ఉందని రక్తపాతానికి కొదవేమీ లేదనేది టాక్. అందుకే సెన్సార్ బృందాన్ని యు/ఎ రేటింగ్ ఇవ్వకుండా ప్రేరేపించిందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మేకర్స్ సినిమా ప్రవాహానికి అంతరాయం కలిగించకూడదనుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ధాకడ్ నిర్మించిన సోహైల్ మక్లాయ్ ఈ వార్తలను అధికారికంగా ధృవీకరించారు. ఎ- సర్టిఫికెట్ వచ్చినందుకు నేను నిరాశ చెందలేదు అని ఆయన అన్నారు. అవును మేము ధాకడ్ కోసం %ూ% సర్టిఫికేట్ పొందాము. సినిమాలో చాలా యాక్షన్ ఉంటుంది కాబట్టి నేను ఇది ముందే ఊహించాను అని తెలిపారు. ధాకడ్ ఈ శుక్రవారం మే 20న విడుదల కానుంది.

# కొత్త రూట్ లో కొరటాల.. ఈసారి నో మెసేజ్ అట?!

ప్రముఖ దర్శకుడు కొరటాల శివ గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. రచయితగా సినీ కెరీర్ ను ప్రారంభించిన ఈయన మిర్చి వంటి బ్లాక్ బస్టర్ మూవీతో డైరెక్టర్ గా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు.ఆ తర్వాత ఈయన తెరకెక్కించిన శ్రీమంతుడు జనతా గ్యారేజ్ భరత్ అనే నేను చిత్రాలు సైతం మంచి విజయం సాధించాయి. కానీ ఇటీవల ఈయన దర్శకత్వంలో వచ్చిన ఆచార్య సినిమా మాత్రం భారీ అంచనాల నడుమ విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా పడింది.ఈ మూవీ అనంతరం కొరటాల యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. యువ సుధ ఆర్ట్స్ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై పాన్ ఇండియా లెవల్ లో ఈ చిత్రం నిర్మితం కానుంది. మరి కొద్ది రోజుల్లోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది. ఇప్పటి వరకు ఇండియన్ సినీ స్క్రీన్ పై చూడని డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ తెరకెక్కబోతోందని ఇప్పటికే కొరటాల స్పష్టం చేశారు. దీంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ఇదిలా ఉ ంటే.. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ ఇంట్రస్టింగ్ టాక్ మొదలైంది. అదేంటంటే.. కొరటాల ఇప్పటి వరకు మెసేజ్ ఓరియెంట్ సినిమాలనే రూపొందించారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా ఏదో ఒక మెసేజ్ ఉంటుందని భావిస్తారు. కానీ ఈసారి మాత్రం ఆయన నో మెసేజ్ అంటున్నారట. ఎన్టీఆర్ తో తీయబోయే చిత్రాన్ని మెసేజ్ ఓరియెంటెడ్ కాకుండా మాస్ ఎంటర్టైనర్ గా రూపొందించాలని భావిస్తున్నారట.ఇందులో భాగంగానే భారీ మాస్ ఎలిమెంట్స్ ఎలివేషన్స్ అద్భుతమైన డైలాగ్లతో స్క్రిప్ట్ ను సిద్ధం చేశారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఇన్నాళ్లు మెసేజ్ ఓరియెంట్ సినిమాలు చేసిన కొరటాల.. ఇప్పుడు నిజంగానే కొత్త రూట్ లో వెళ్తున్నారా? లేదా? అన్నది తెలియాలంటే మరి కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే. కాగా ఎన్టీఆర్ 30 వర్కింగ్ టైటిల్ తో పట్టాలెక్క బోతున్న ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అలియా భట్ కియారా అద్వానీ పూజా హెగ్డే రష్మిక మంద న్నా జాన్వీ కపూర్ ఇలా పలువురి హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఎవరూ ఫైనల్ కాలేదు.



# అంతకంతకు యంగ్ లయన్ లా ఆ స్వింగేంటీ!

అమృతం సేవించిన దేవతలు నిత్యయవ్వనులుగా మారారని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. అసలు ఎలాంటి అమృతం తాగకుండానే కొందరు ఇలలో దేవతారూపంతో అలరిస్తుంటారు. ఇంద్రుడు చంద్రుడిలా వెలిగిపోతుంటారు. ఇదే కోవకు చెందుతారు నటసింహా నందమూరి బాలకృష్ణ. ఏజ్ 60 ప్లస్ అనే భ్రమ ఆయనలో లేనే లేదు. ఏజ్ గేజ్ తో పని లేకుండా నిత్యయవ్వనుడిగా ఎంతో యాక్టివ్ గా కనిపిస్తున్నారు. ఇప్పటికీ ఒక టీనేజర్ లా ఎంతో హుషారుగా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.బాలయ్యలోని ఎనర్జీని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తే ఎలా ఉ ంటుందో అఖండ రిజల్ట్ చెప్పింది. ఆయన ఎనర్జీని అన్నివిధాలా పరిపూర్ణంగా వినియోగించే దర్శకుడిగా బోయపాటికి హ్యాట్రిక్ రికార్డ్ ఉంది. ఇక ఇప్పుడు గోపిచంద్ మలినేని ముందు ఛాలెంజ్ అలానే ఉంది. అందుకే అతడు బాలయ్యను సరికొత్త యాంగిల్ లో తెరపై ప్రెజెంట్ చేసేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ కొత్త సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. ఇది రియల్ స్టోరీని ఫిక్షనైజ్ చేసి తెరకెక్కిస్తున్న సినిమా అన్న టాక్ కూడా వినిపిస్తోంది. కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలో కలర్ ఫుల్ సెట్ లో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. 'అఖండ' చిత్రానికి సంగీతం అందించిన ఎస్.ఎస్.థమన్ ఈ చిత్రానికి కూడా బాణీలను అందించారు. అతడు షూటింగ్ స్పాట్ నుండి ఇదిగో ఇలా ఫోటోకి పోజులిచ్చాడు. థమన్ తో పాటు కథానాయకుడు బాలకృష్ణ షేర్వాణిలో ఇస్మార్ట్ గా కనిపిస్తున్నారు. గోపీచంద్ మలినేని- శేఖర్ మాస్టర్ ఈ ఫోటోలో ఉన్నారు.శ్రుతి హాసన్ తొలిసారి నటసింహా సరసన కథానాయికగా కనిపించనున్న ఈ ప్రాజెక్టును మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఓవైపు ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ తో భారీ పాన్ ఇండియా మూవీపై దృష్టి సారించిన మైత్రి సంస్థ తదుపరి బారీ లైనప్ తో దూసుకుపోతోంది. బాలయ్యతో సినిమాని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది.కెరీర్ స్వింగ్ జరజర..!బ్యాక్ టు బ్యాక్ మూడు నాలుగు ప్రాజెక్టులు బాలయ్య క్యూలో ఉన్నాయి. ఏప్రిల్ 18 నుంచి గోపిచంద్ మలినేనితో షెడ్యూల్ ప్రారంభించి నాన్ స్టాప్ గా పూర్తి చేస్తున్నారు. ఇది సుదీర్ఘ షెడ్యూల్. ఈ భారీ షెడ్యూల్ లో మెజారిటీ పార్ట్ చిత్రీకరణను పూర్తి చేస్తారు. ముఖ్యంగా బాలయ్య పోర్షన్స్ అన్నీ ఆల్మోస్ట్ పూర్తి చేసేస్తారట. ఆ తర్వాత ఎన్.బి.కే తన తదుపరి చిత్ర దర్శకుడు అనీల్ రావిపూడితో ప్రాజెక్ట్ పై దృష్టి సారిస్తారు. మొత్తానికి రావిపూడితో ప్రాజెక్ట్ కోసం గోపిచంద్ మలినేనికి డెడ్ లైన్ కూడా విధించారట.తదుపరి ఆదిత్య 369 సీక్వెల్ పైనా దృష్టి సారించాల్సి ఉంది. ఎన్.బి.కే నటవారసుడు నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ మూవీ కోసం ఇప్పటి నుంచే బాలయ్య భారీ ప్లానింగ్ తో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ తనకు ఎంతో కీలకమైనది. తనయుడిని స్వీయ దర్శకత్వంలో లాంచ్ చేయాలన్న ఆలోచన కూడా బాలయ్య కు ఉంది. మోక్షజ్ఞ ఎంట్రీ మూవీ గురించి బోలెడంత చర్చ సాగింది. ఆదిత్య 369 సీక్వెల్ లో అతడు నటిస్తాడని బాలయ్య అతిథిగా కనిపిస్తారని.. 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే టైటిల్ ఫిక్స్ చేశారని కూడా ప్రచారమైంది. ఈ మూవీ ఎన్.బి.కే లైఫ్ లోనే స్పెషల్ మూవీ కానుందని సమాచారం.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com